AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 191 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 20-08-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



అప్పటివరకు కెప్టెన్ గా రోహిత్ శర్మే ఉండాలి: రాయుడు



చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి.. సంబంధాలు మెరుగుపడ్డాయి: అజిత్ దోవల్

## ధైర్యముంటే అమరావతిలో పర్యటించండి



- అమరావతి వచ్చి అభివృద్ధి చూడాలంటూ జగన్‌కు ఉమ సవాల్
- కుంభకోణాల వారి కోసం జైలు యాత్రలు మానాలని హితవు
- అమరావతి మునగలేదని నిరూపిస్తామన్న దేవినేని
- ఉచిత బస్సు పథకంపై ఈర్ష్యతోనే జగన్ విమర్శలు అని ఆరోపణ
- రాజధానిపై వైసీపీది దుష్ప్రచారం అంటూ తీవ్ర విమర్శలు

మిగతా 2లో

మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు

రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ

విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమైన లోకేశ్

కేంద్రమంత్రి జేపీ నడ్డాతో నారా లోకేష్ భేటీ.. రాష్ట్రానికి కీలక హామీ

రాష్ట్ర సమస్యలపై మంత్రి లోకేశ్ ఫోకస్: ఢిల్లీలో కేంద్రమంత్రులతో కీలక చర్చలు

హస్తిన పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు.

### కేంద్ర మంత్రులతో ఏపీ మంత్రి

# నారా లోకేశ్ భేటీ

**కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి**

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేశ్ భేటీ**

దిల్లీ: హస్తిన పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్.. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. జైశంకర్, జేపీ నడ్డా, హర్దీప్‌సింగ్ పురీ,



## పవన్ కల్యాణ్ ప్రశ్నించాలి



- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆర్కే రోజా ఆరోపించారు.
- అది స్త్రీ శక్తి పథకం కాదని.. స్త్రీ దగ పథకం అని మండిపడ్డారు.
- రాష్ట్రంలో 16 రకాల బస్సులు ఉంటే.. ఇప్పుడు ఐదు రకాల బస్సుల్లో మాత్రమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం లేదని విమర్శించారు.

## అందుకే చైనాపై మెతకవైఖరి

రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై భారీగా సుంకాలు విధిస్తానంటూ అమెరికా పదేపదే హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే.



రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై భారీగా సుంకాలు విధిస్తానంటూ అమెరికా పదేపదే హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే.ఇందులోభాగంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని ఆరోపిస్తూ ఇటీవల భారత్‌పై అదనపు సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా పై మాత్రం మెతక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. చైనాపై సుంకాల మిగతా 2లో

## యుద్ధం ముగింపు నమ్మేటట్లు ఉండాలి: జెలెన్‌స్కీ



రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ప్రపంచం నమ్మేలా ముగించాలి అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.

రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ప్రపంచం నమ్మేలా ముగించాలి అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.అమెరికా అధ్యక్షుడితో శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన కొద్దిసేపటిక్రితమే వాషింగ్టన్ డీసీకి చేరుకొన్నారు. మిగతా 2లో

ఏపీ

## అలసత్వం వద్దు.. అంతా అప్రమత్తంగా ఉండండి



- అలసత్వం వద్దు.. అంతా అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క అధికారులకు సూచించారు.
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
- వర్షాలు, వరదల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులపై సమీక్షించారు.

అలసత్వం వద్దు.. అంతా అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, మిగతా 2లో

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.

బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు.

పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు.

గతంలో ఖిలాస్‌పూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు.

చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు.

ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు.

### బీసీ రిజర్వేషన్లు.. గత ప్రభుత్వం చేసిన చట్టమే

# మనకు అడ్డంకి

**తెలంగాణలోనూ ఓట్ల చోరీకి కుట్ర**

**సోనియా ప్రధాని పదవిని త్యాగం చేశారు**

**అందరం కలిసికట్టుగా వారి భరతం పడదాం**

**బీసీలు కూడా రాజ్యాధికారంలో భాగం కావాలి**




హైదరాబాద్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.

## సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల రికవరీ

సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.




సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ

## మీరిచ్చే గౌరవం ఇదేనా



- ఏపీ ఎంపీల పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మూతపడుతుంటే అనకాపల్లి ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ కు గనులు కోరుతారా అంటూ ఆగ్రహ వ్యక్తం చేశారు.
- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు

ఏపీ ఎంపీల పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. మిగతా 2లో

## 'ఆ వాగు ప్రవాహంతో అమరావతి మునిగిందనేది వాస్తవం'

**సహజ ప్రవాహానికి అడ్డుకట్టలు వేస్తే ఆగుతుందా?**

భారీ వర్షాల కారణంగా కొండవీటి వాగు ప్రవాహంతో అమరావతి మునిగిందనేది వాస్తవమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

ఆ వాగు ఉద్ధృతంగా ప్రవహించడం వల్ల అమరావతి మునిగిందని ఆయన పేర్కొన్నారు



తాడేపల్లి: భారీ వర్షాల కారణంగా కొండవీటి వాగు ప్రవాహంతో అమరావతి మిగతా 2లో

## వైకాపా చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తున్నాం

**విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు**

లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు.



# అందుకే చైనాపై మెతకవైఖరి

విషయంలో వెనక్కి తగ్గడంపై తాజాగా యూఎస్ విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ.. చైనాపై ద్వితీయ ఆంక్షలు విధిస్తే ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే ఈ విషయంలో చైనాపై మాత్రం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని సమర్థించుకున్నారు. చైనా, భారత్‌లపై 100శాతం సుంకాల విధింపును ప్రతిపాదించే సెనెట్ బిల్లుపై తాము చర్చలు జరిపిన సమయంలో ఈ విషయంపై పలు యూరోపియన్ దేశాలు అసంతృప్తి వ్యక్తంచేశాయని రూబియో వెల్లడించారు. రష్యాతో భారత్ చేస్తున్న ఇంధన వాణిజ్యం అమెరికాకు ఓ సమస్యగా మారిందన్నారు. భారత్‌కు అపారమైన ఇంధన అవసరాలు ఉండడంతో చమురు, బొగ్గు, గ్యాస్ వంటివాటిని తక్కువ ధరకు రష్యా నుంచి కొనుగోలు చేస్తుందని అన్నారు.

## యుద్ధం ముగింపు నమ్మేటట్లు ఉండాలి: జెలెన్‌స్కీ

ఈసందర్భంగా ట్రంప్, ఐరోపా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "యుద్ధం ముగియాలనే బలమైన మా ఆకాంక్షను తెలియజేశాం. ఉక్రెయిన్‌ను రక్షించుకొంటానన్న నమ్మకం నాకు ఉంది. అదే సమయంలో మా భద్రతకు హామీ కూడా పొందుతాననే భావిస్తున్నాను. రష్యా ప్రారంభించిన యుద్ధాన్ని అదే ఆపేయాలి" అని వ్యాఖ్యానించారు. గతంలో అంతగా ప్రయోజనం లేని సెక్యూరిటీ గ్యారెంటీ కాకుండా.. ఈసారి భద్రతకు బలమైన హామీ ఇవ్వాలని జెలెన్‌స్కీ కోరారు. ఉక్రెయిన్ వాసులు వారి భూమి, స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారన్నారు.

## అలసత్వం వద్దు.. అంతా అప్రమత్తంగా ఉండండి

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు, వరదల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులపై సమీక్షించారు. ఇప్పటి వరకు మొత్తం 86.55 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని మంత్రికి నివేదించారు. ఈ రహదారుల తాత్కాలిక పునరుద్ధరణకు ఆరున్నర కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.143 కోట్ల వరకు వ్యయం అవుతుందని ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తంగా రహదారులు, ఇతర మౌలిక వసతుల పునరుద్ధరణకు రూ.150 కోట్ల వరకు అవసరమవుతుందని అధికారుల నివేదిక వెల్లడించింది. అలాగే వర్షాలు, వరదల కారణంగా 66 రహదారులు, 83 క్రాస్ డ్రైన్ పనులు, 60 చోట్ల గండ్లు పడినట్లు వివరించారు. అంతేకాకుండా శిథిలావస్థలో ఉన్న 36 భవనాలు గుర్తించామని, వాటిలో నివసిస్తున్న ప్రజలను ఇతర సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నామని మంత్రికి తెలియజేశారు.

# మీరిచ్చే గౌరవం ఇదేనా

విశాఖ స్టీల్ ప్లాంట్ మూతపడుతుంటే అనకాపల్లి ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ కు గనులు కోరుతారా అంటూ ఆగ్రహ వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. 34 మంది బలిదానాలకు మీరిచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. చరిత్ర మిమ్మల్ని క్షమించదని రామకృష్ణ హెచ్చరించారు. కాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై గతంలో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. అయితే ప్రైవేటీకరణ ఉండదంటూ నాయకులు దీమాగా చెప్పారు. దీంతో ఆ అంశం పక్కకు పోయింది. తాజాగా మరోసారి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం చర్చనీయాంశంగా మారింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని 34 విభాగాలను ప్రైవేటీకరణ చేసేందుకు యజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ప్రైవేటీకరణకు మళ్లీ అడుగులు పడటంతో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కూడా స్పందించారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ధైర్యముంటే అమరావతిలో పర్యటించండి

అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ధైర్యముంటే రాజధాని అమరావతిలో పర్యటించి అభివృద్ధిని కళ్లతో చూడాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సవాల్ చేశారు. కుంభకోణాలకు, అక్రమాలకు పాల్పడిన వారి కోసం జైలు యాత్రలు మానేసి అమరావతికి రావాలన్నారు. సోమవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీడ్ యాక్సెస్ రహదారి, సచివాలయం, విట్, ఎస్ఆర్ఎం ఇలా.. జగన్ ఎక్కడికి వస్తే అక్కడకి వచ్చి అమరావతి ఎక్కడా మునగలేదని నిరూపించేందుకు తాము సిద్ధమన్నారు. మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం పథకానికి వస్తోన్న ఆదరణ తట్టుకోలేక అసహనంతో అమరావతిపై జగన్ విషప్రచారం మొదలుపెట్టారని దేవినేని ఉమ మండిపడ్డారు. ఆయన మానసిక రుగ్మత ప్రజలకు అర్థమవుతోందన్నారు. అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక వైకాపా బ్యాచ్ దుష్ప్రచారాలు మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారువైసీపీ అధినేత జగన్ కు టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సవాల్ విసిరారు. దమ్ముంటే అమరావతిలో పర్యటించాలని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూడాలని అన్నారు. సోమవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవినేని మాట్లాడారు. కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడిన వారి కోసం జైలు యాత్రలు చేయడం మానుకుని, రాజధాని పర్యటనకు రావాలని జగన్‌ను ఉద్దేశించి దేవినేని వ్యాఖ్యానించారు.

# పవన్ కల్యాణ్ ప్రశ్నించాలి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆర్కే రోజా ఆరోపించారు. అది స్త్రీ శక్తి పథకం కాదని.. స్త్రీ దగ పథకం అని మండిపడ్డారు. రాష్ట్రంలో 16 రకాల బస్సులు ఉంటే.. ఇప్పుడు ఐదు రకాల బస్సుల్లో మాత్రమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం అమలు చేస్తామని చెప్పి.. 14 నెలల తర్వాత ప్రారంభించారని రోజా విమర్శించారు. ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో లోకల్‌గా మాత్రమే ఫ్రీగా తిరగొచ్చని.. రాష్ట్రం మొత్తం ఉచితం లేదని ఆమె అన్నారు. రాష్ట్రం మొత్తం ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఫ్రీ అని చెప్పి ఇవాళ ఆంక్షలు పెట్టారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కోతల ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందని విమర్శించారు. ఆలయాలు అన్ని చూడవచ్చని చెప్పి.. ఇప్పుడు మోసం చేశారని ఆరోపించారు. తిరుమల, అన్నవరం, విజయవాడ, శ్రీశైలం పుణ్యక్షేత్రాలకు ఉచిత దర్శనం లేదని విమర్శించారు. ఇన్ని మోసాలు జరుగుతుంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని ఆర్కే రోజా నిలదీశారు. సూపర్ సిక్స్ కాదు.. సూపర్ ఫ్లాప్ అని ఎద్దేవా చేశారు. తిరుపతి నుంచి తిరుమల వెళ్లడానికి ఫ్రీ బస్సు లేదని అన్నారు. శ్రీశైలం, విజయవాడ దుర్గమ్మ గుడి, సింహాచలానికి ఉచిత బస్సు ప్రయాణం లేదని గుర్తుచేశారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆడబిడ్డ నిధి ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదని అన్నారు. చంద్రబాబుకు ఆడబిడ్డలను గౌరవించడం తెలియదని అన్నారు.

## అప్పటివరకు కెప్టెన్ గా రోహిత్ శర్మే ఉండాలి: రాయుడు

హిట్ మ్యాన్ రోహిత్ శర్మ టెస్టులు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు టీమిండియా కెప్టెన్ గా రోహిత్ శర్మనే కొనసాగించాలని సూచించాడు. వన్డేల్లో రోహిత్ నాయకత్వంలో భారత జట్టు అద్భుతంగా రాణిస్తోందని, అతడికి మరో ప్రపంచకప్ గెలిపించే సత్తా ఉందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశాడు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన అంబటి రాయుడు, రోహిత్ కెప్టెన్సీపై తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించాడు. "2027 ప్రపంచకప్ వరకు భారత జట్టుకు రోహితే సారథ్యం వహించాలి. వన్డే ఫార్మాట్‌లో అతడి స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాడు ప్రస్తుతానికి లేడు. అందుకే రోహిత్ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుని జట్టును ముందుకు నడిపించాలి" అని రాయుడు పేర్కొన్నాడు. రోహిత్ సారథ్యంలోనే ఇటీవలే భారత జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకున్న విషయాన్ని రాయుడు గుర్తుచేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ 76 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో ముఖ్యపాత్ర పోషించాడని ప్రశంసించాడు. రోహిత్ నాయకత్వం, బ్యాటింగ్ సామర్థ్యం భారత జట్టుకు ఎంతో కీలకమని అన్నాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఇప్పటివరకు 273 వన్డేలు ఆడి 32 సెంచరీలతో 11,168 పరుగులు సాధించాడు

## చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి.. సంబంధాలు మెరుగుపడ్డాయి: అజిత్ దోవల్

భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన ముగిసిన నాటి నుంచి ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఆయన మంగళవారం ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (%బాజూ%) శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని దోవల్ ఈ సందర్భంగా ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ఈ చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది నెలలుగా భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. "సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధి పొందాయి" అని దోవల్ వివరించారు.

# బీసీ రిజర్వేషన్లు.. గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి

బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాష్‌పూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు." గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశాం. అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరాం. తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పాం. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణను తప్పుపట్టవద్దు. దీన్ని తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదు. బీసీ రిజర్వేన్ల బిల్లును ఐదు నెలలుగా కేంద్రం పెండింగ్‌లో పెట్టింది. బీసీతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే 70 శాతం వరకు చేరుతాయి. తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం చట్టం చేసింది. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారింది." అని రేవంత్‌రెడ్డి అన్నారుతెలంగాణలోనూ దొంగ ఓట్ల ద్వారా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారని, అందరం కలిసికట్టుగా వారి భరతం పడదామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తామన్నారు. ఇవాళ రవీంద్రభారతిలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఆఫీస్ వద్ద పాపన్న గౌడ్ విగ్రహానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీలు కూడా రాజ్యాధికారంలో భాగం కావాలని అన్నారు. విద్య ఒక్కటే తలరాతలు మారుస్తుందని, నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. కులగణనను తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదన్నారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్న గౌడ్ నిరూపించారని పేర్కొన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజులకు ఇచ్చాయన్నారు. కానీ తాము చరిత్ర స్ఫూర్తితో కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు చెప్పారు.

బీసీలకు బీజేపీ అన్యాయం..

బీజేపీ బీసీలకు అన్యాయం చేస్తోందని సీఎం మండిపడ్డారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఆర్డినెన్స్‌లను ఆమోదించి కేంద్రానికి పంపామని, 5 నెలలైనా ఆమోదించకపోతే ధర్నా చేశామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా? అని ప్రశ్నించారు. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని, రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపాలని, కానీ ఆయన సిద్ధాంతాలపై చూపొద్దన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలా శాసనమేనని, కరీంనగర్లో సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్రభారతి లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సర్వాయి పాపన్నకు నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఇండియా మొదటి స్థానంలో ఉండాలని సోనియాగాంధీ ప్రధానమంత్రి పదవినే త్యాగం చేశారన్నారు. రాష్ట్రంలో కులగణన కు ఎన్ని అడ్డంకులు ఎదురైనా దానిని పూర్తి చేశామని, దేశంలో ఎక్కడా జరగని విధంగా కులగణన చేసి చూపించామన్నారు. ఇందులో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామని, ఎందరో మేధావులతో కూడా చర్చించామని చెప్పారు. సెప్టెంబరు 30 లోగా రాష్ట్రంలో ఎన్నికలు జరగాలంటే రాజ్ భవన్లో పెండింగ్ లో ఉందని, రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న ఆ బిల్లు కోసం ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశామన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు మద్దతు ఇవ్వలేదు? రిజర్వేషన్ బిల్లుకు అడుపడుతోన్నది ప్రధాని మోదీ, మంత్రి కిషన్ రెడ్డి కాదా ? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. గుజరాత్ లో ముస్లింలకు వచ్చే బీసీ రిజర్వేషన్లను తొలగించగలరా ? అని సూటిగా ప్రశ్నించారు.

# కేంద్ర మంత్రులతో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలని జైశంకర్‌ను కోరారు. ఇటీవల ఏపీ బృందం సింగపూర్ పర్యటన వివరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి కేంద్ర మంత్రికి నారా లోకేశ్ వివరించారు. జేపీ నడ్డాతో సమావేశమైన రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 21 నాటికి సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు నడ్డా హామీ ఇచ్చారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీని కూడా మంత్రి లోకేశ్ కలిశారు. బీపీసీఎల్ రిఫైనరీ త్వరితగతిన నిర్మించేందుకు సహకారం అందించాలని కోరారు. ఓఎన్‌జీసీకి చెందిన జాక్ ఆఫ్ రిగ్ కాంట్రాక్టు సాధనకు సహకరించాలని కోరారు. ఏపీలో దీపం-2 పథకానికి మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీతో లోకేశ్ సమావేశమై కానూరు-మచిలీపట్నం రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు-మచిలీపట్నం మధ్య ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని లోకేశ్ కోరారు. అనంతరం నిర్మలా సీతారామన్‌ను ఆయన కలిశారు. ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్ర సమస్యలపై ఆయన పలువురు కేంద్రులను కలుస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదారంగా ఆర్థిక సాయం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఏపీలో కొత్త ప్రాజెక్టులకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. అంతకుముందు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ని కలిశారు. రాష్ట్రంలోని ప్రతిపాదిత ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతులు, సాంకేతిక మద్దతు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకారం అందించాలని కోరారు. రామాయపట్నం పోర్టు సమీపాన బీపీసీఎల్ సంస్థ 6వేల ఎకరాల్లో రూ.95వేల కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రిఫైనరీ - కమ్ - పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కు సంబంధించి పనుల పురోగతిని వివరించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకారం అందించాలని హర్దీప్ సింగ్ పూరికి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న లోకేష్.. ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ జేపీ నడ్డాకు కీలక విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ జరుగుతుండటంతో వ్యవసాయ పనుల్లో యూరియా కొరత ఉందని, వెంటనే దానికి తీర్చాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జేపీ నడ్డా.. ఆగస్టు 21 నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉపాధి కోసం ప్లాస్టిక్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరగా.. దానిని ఆమోదించారు. 14 నెలల్లో కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టిన, జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు కేంద్ర సహకారం కావాలని కోరారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని లోకేష్.. మంత్రికి తెలిపారు. లోకేష్ వెంట మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ శ్రీకృష్ణ దేవ రాయలు తదితరులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు.

# సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల రికవరీ

సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ కార్యకలాపాలను కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ప్రాధాన్యతను వివరించారు. సైబర్ నేరాలపై పోరాటంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కల్పించే ప్రధాన కేంద్రంగా ఐ4సీ పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సైబర్ మోసాల నియంత్రణలో భాగంగా తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రికి సంబంధిత శాఖ అధికారులు వివరించారు. సైబర్ మోసాల బాధితుల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. దీంతోపాటు 12 లక్షలకుపైగా సిమ్‌లు/మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. అట్లాగే రూ.4631 కోట్లు విలువైన మోసపూరిత లావాదేవీలను అడ్డోవడం జరిగిందని, అందులో భాగంగా 13.3 లక్షల మ్యూల్ అకౌంట్లను (సైబర్ మోసాల్లో డబ్బు తరలించడానికి వాడే బ్యాంకు ఖాతాలు) ఫ్రీజ్ చేసినట్లు వివరించారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ లో భాగంగా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ , 1930 - సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ , సైబర్ మల్టీ ఏజెన్సీ సెంటర్ రిపోర్ట్ చెక్ సస్పెక్ట్ సౌకర్యం, సస్పెక్ట్ రిజిస్ట్రీ, సమన్వయ్ ప్లాట్‌ఫాం, సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్, సైబర్ కమాండోల ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అట్లాగే కేంద్ర రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, న్యాయమూర్తుల సామర్థ్యాల అభివృద్ధికి సైతం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అట్లాగే సోషల్ మీడియా, పత్రికలు, ప్రసార్ భారతి, ఆకాశవాణి ద్వారా సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అందులో భాగంగా 1930 పేరుతో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ జీ-20 సదస్సు, శ్రీ రామ మందిర్ ప్రారంభం, మహాకుంభ్, ఆపరేషన్ సిందూర్ వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల సమయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసి సైబర్ దాడులను విజయవంతంగా ఎదుర్కోవడంలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. సైబర్ మోసాల బాధితులకు తిరిగి చెల్లించాల్సిన డబ్బు రీఫండ్ ప్రక్రియను సులభతరం చేయాలని, లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలకు ఆధునిక పరికరాలు, శిక్షణతో దర్యాప్తు సంస్థల సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, చిన్నారులు లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి గుర్తింపు, రిపోర్టింగ్, బాధితుల సహాయ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అత్యవసర కేసుల కోసం సైబర్ కమాండోలు సరైన రీతిలో నియమించాలి. సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు, హెల్ప్‌లైన్ 1930 మరియు **cyber-crime.gov.in** ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉత్సాహపరిచే విధంగా స్థానిక భాషల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.

# 'ఆ వాగు ప్రవాహంతో అమరావతి మునిగిందనేది వాస్తవం'

మునిగిందనేది వాస్తవమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఆ వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల అమరావతి మునిగిందని ఆయన పేర్కొన్నారు. దీనిపై వార్తలు రాస్తే సాక్షి చానల్ సహా ఇతర చానల్స్‌పై కేసులు పెడుతున్నారని అంబటి రాంబాబు విమర్శించారు. ఇది పోలీస్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందనడానికి మరో ఉదాహరణ అంటూ ధ్వజమెత్తారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. 'ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చేత సాక్షి చానల్ మీద కేసు వేయించారు. సాక్షి చానల్, కొన్ని ప్రైవేట్ చానల్స్‌ను బెదిరించాలనే ఉద్దేశంతో కేసులు పెట్టారు. కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల అమరావతి మునిగినేది వాస్తవం కొండవీటి వాగు సహజ ప్రవాహానికి అడ్డుకట్టలు వేస్తే ఆగుతుందా?, అడ్డదిడ్డంగా తవ్వి కట్టలు వేయడం వల్ల కొండవీటి వాగు పొలాల మీద పడింది. హైకోర్టు దారిలో పంటపొలాలు పూర్తిగా నీట మునిగాయి. ఐకానిక్ టవర్స్ సహా అమరావతి కీలక ప్రాంతాలు జలమయం అయ్యాయి. అమరావతిలో ఐఏఎస్ క్వార్టర్స్ కూడా నీట మునిగాయి. ఈ వాస్తవాలతో వార్తలు రాస్తే కేసులు పెడుతున్నారు. అమరావతిపై మాకు అసూయ లేదు. అమరావతిపై రూ. 52 వేల కోట్లు అప్పు చేశారు. అమరావతి రైతులకు చంద్రబాబు ఏమైనా సహాయం చేశాడా?, చంద్రబాబు చెప్పే అబద్ధాలకు ఆయన మీదే కేసులు పెట్టాలి. రూ. 220 కోట్లతో కొండవీటి వాగుపై లిఫ్ట్ పెట్టారు.. అది నిరుపయోగం అయ్యింది' అని మండిపడ్డారు. ఈ మేరకు అమరావతి నీట మునిగిన ఫోటోలను అంబటి ప్రదర్శించారుఇక మహిళా ప్రిన్సిపాల్‌ను వేధించిన ఎమ్మెల్యే కూన రవి కుమార్, జూనియర్ ఎన్టీఆర్‌పై తప్పుడు మాటలు మాట్లాడిన మరో ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌లపై చర్యలేవని ప్రశ్నిచాచు. వారిపై ఎందుకు కేసులు పెట్టరు.. ఎందుకు సస్పెండ్ చేయరని అంబటి నిలదీశారు. మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబుపై గుంటూరు ఎస్పీకి గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో హరిబాబు మాట్లాడారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓట్లు రిగ్గింగ్ చేశారంటూ అంబటి రాంబాబు తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ వీడియోలను పోస్ట్ చేసిన అంబటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు హరిబాబు. పశ్చిమ బెంగాల్‌లో 2023లో జరిగిన ఎన్నికల వీడియోను మార్ఫింగ్ చేసి ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఫైర్ అయ్యారు. 2024లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ మారకపోవడం దారుణమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ వీడియోలు పెట్టి టీడీపీపై బురద జల్లారని మండిపడ్డారు. ఫేక్ వీడియోలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీకి పరిపాటిగా మారిపోయిందని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అంబటి రాంబాబు జైలుకు వెళ్లడం ఖాయమని వడ్రాణం హరిబాబు వార్నింగ్ ఇచ్చారు. పాతర వేసినవారే నేడు అదే రాజ్యాంగ ప్రతులను తలపై పెట్టుకొని డ్యాన్సులు చేస్తున్నారు.

# వైకాపా చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తున్నాం

పాలకొల్లు: లేనిపోని అనుమానాలు, ఆందోళనలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైకాపాది క్షమించరాని నేరమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అవాస్తవాలు, అర్ధసత్యాలతో ప్రశాంత ప్రజాజీవనానికి భంగం కలిగించే వాళ్లెవరైనా తీవ్ర నేరగాళ్లతో సమానమేనని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్నదాతలకు వైకాపా అన్యాయం చేసిందని మండిపడ్డారు. "మొసలి కన్నీరు కారుస్తూ, కాఫర్ డ్యామ్‌కు గండి పడింది, బెజవాడ మునిగిపోతోంది, తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతాయి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాజకీయ ముసుగులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు. కాఫర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం. 2019-24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అమరావతిపై అక్కసుతోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు పరిపాలన అనుమతి ఇచ్చి టెండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్‌లో చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశాం." అని నిమ్మల వివరించారు. యావద్దేశానికి తెలిసిపోయిందన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను అది దొంగిలిస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు చేపట్టి బిహార్ ఎన్నికలను కూడా తస్కరించాలని చూస్తున్నారని.. ఈ కుట్రను ఇండీ కూటమి అనుమతించదని స్పష్టంచేశారు. రెండు మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్లో 'ఓటర్ అధికార యాత్ర'కు ఆయన ఆదివారం ససారం నుంచి శ్రీకారం చుట్టారు. ఆ రాష్ట్రంలోని 20 జిల్లాల గుండా 16 రోజులపాటు 1,300 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. సెప్టెంబరు 1న ముగిస్తారు. ససారం సభలో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో ప్రెస్‌కాన్ఫరెన్స్ పెట్టి ఓట్ల చోరీని బహిర్గతం చేసినందుకే తనను ఈసీ అఫిడవిట్ అడుగుతోందన్నారు. 'ఈసీ ఏం చేస్తోందో... ఏ విధంగా ఓట్ల చోరీకి పాల్పడుతోందో ఇప్పుడు దేశం మొత్తానికీ తెలిసిపోయింది" అని వ్యాఖ్యానించారు.

## ఏపిపి సునీల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన అఖండ భూమి ఏసుదాసు



**ఆలమూరు,ఆగస్టు 19(అఖంథ భూమి న్యూస్):** రామచంద్రపురం జిల్లా మరియు సెషన్స్ కోర్టు కు మొదటి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన ప్రముఖ న్యాయవాది కప్పల సునీల్ కుమార్ ని ఆలమూరులోని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన అఖండ భూమి ఆలమూరు మండల రిపోర్టర్ యర్రంశెట్టి ఏసుదాసు.

## కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఏపీపీ సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు



**ఆలమూరు,ఆగస్టు 19(అఖండ భూమి న్యూస్):**రామచంద్రపురం 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు సునీల్ ఫాలోవర్స్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరులోని ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ముందుగా కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు దుశ్శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్థంభంగా ఉన్నటువంటి పత్రికా విలేకరులు ప్రజల యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ.. సమస్యల పరిష్కార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే పూర్ణారెడ్డి, ఉపాధ్యక్షులు వడ్డీ గంగాధర్, సభ్యులు ఉండమట్ల నాగ శివ, పెట్టా రంగనాథ్, యర్రంశెట్టి ఏసుదాసు, పండి సురేష్ గౌడ్, ఉండమట్ల శివరాం, కే పరిష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మడికిలో రూ.1.14 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు.





**ఆలమూరు,ఆగస్టు 19(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం మడికి గ్రామం రావిచెట్టు దగ్గర నుంచి చిలకలపాడు శివారు వరకు 1 కోటి 14 లక్షల రూపాయల నాబార్డు నిధులతో రహదారి నిర్మాణానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు.కూటమి ప్రభుత్వంలో రహదారులు,మౌలిక సదుపాయాల కల్పన శరవేగంగా జరుగుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రహదారుల అభివృద్ధి విస్తృతంగా జరుగుతుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటలక్ష్మి దుర్గారావు,మెర్ల గోపాలస్వామి,వంటిపల్లి సతీష్,ఈదల నల్లబాబు,నాగిరెడ్డి వెంకటరత్నం,కొత్తపల్లి కృష్ణ,పంపన అంజిబాబు,దొండపాటి సుబ్బరాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆదోని పట్టణంలో గల రాయ నగర్ లో శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ పర్యటన

స్థానిక మహిళల పిలుపు మేరకు పర్యటించిన గుడిసె ఆది కృష్ణమ్మ

ముఖ్యంగా మరుగుదొడ్ల సమస్య చాలా తీవ్రంగా వేధిస్తుంది



**ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** రాయ నగర్ లో అనేక సమస్యలు ఉన్నాయి ముఖ్యంగా మరుగుదొడ్ల సమస్య ప్రధానంగా ఉంది. రాయ నగర్ లో వెళ్తున్నటువంటి వంక కు ప్రహరీ గోడ కావాలని మరుగుదొడ్లు లేక చాలా మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇమ్మిడియట్టుగా మాకు మరుగుదొడ్ల సమస్యకు పరిష్కారం చూపాలని చెప్పి గుడిసి కృష్ణం మీదట వాపోయారు. అదేవిధంగా కొన్ని చోట్ల లైట్ స్తంభాలు కూడా కావాలని మహిళలు గుడిసి కృష్ణమ్మ దృష్టికి తీసుకువచ్చారు.

## మానేపల్లి ఐటివరంలో పొలం పిలుస్తుంది




**పుల్లల చెరువు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని మానేపల్లి మరియు ఐటివరం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న మొక్కజొన్న మరియు వరి నారులను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ వి. గోపికృష్ణ గారు మాట్లాడుతూ ఖరీఫ్ లో పంటలు వేసిన ప్రతి ఒక్క రైతు సోదరులు ఈ క్రాప్ నందు నమోద్ చేయించుకోవాలని తెలియజేశారు. మొక్కజొన్న లో . కత్తెర పురుగు ఉండడం గమనించడం జరిగింది.దీని నివారణకు లింగాకర్షణ బుట్టలను ఎకరమునకు పది చొప్పున అమర్చుకొనిన పురుగు ఉధృతిని తగ్గించుకొనవచ్చును అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వేప నూనె 2.5 %ఎశ్రీ% మరియు క్లోరంట్రానిలిప్రోల్ 80 %ఎశ్రీ% /ఎకరా లేదా ఇమామెక్టిన్ బెంజోట్ పైరు మొక్క మొవ్వులో పడేల పిచికారి చేసుకొని పురుగును నివారించుకోవచ్చు అని తెలియజేశారు. అలాగే అన్నదాత సుఖీభవ పడని రైతులుకు ఈనెల 20వ తేదీలోపు ఆర్ ఆర్ కె లలో గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి కొత్తగా గ్రీవెన్స్ పెట్టుకోవాల్సింది గా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి మంత్రి కోటేశ్వరరావు నాయక్ ,%వాూూ% లు యోగి రెడ్డి, షద్రక్ బాబు మరియు రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# 16వ నెంబర్ జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు చర్యలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రధానంగా జేవిఆర్ సెంటర్ వద్ద బ్రిడ్జి ఏర్పాటు

చేయాలని నేషనల్ హైవే అథారిటీని డిమాండ్

చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో 16వ నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి మండలం మురారి నుండి కిర్లంపూడి మండలం సోమవారం వరకు విస్తరించి ఉందని ఈ రహదారి వల్ల మన ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు రోడ్డు గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు ఆ ప్రమాదాల వల్ల ఐదు వేలకు పైగా ప్రజలు చనిపోతున్నారని , ముఖ్యంగా 2003 వ సంవత్సరంలో నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణంలో గండేపల్లి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఒక వ్యక్తి నిలుపుదల చేసినందు వలన అదే వ్యక్తి కుటుంబం లో తర్వాత కాలంలో అదే చోట 11 మంది రోడ్డు ప్రమాదంలో మరణించారని అన్నారు. ముఖ్యంగా జేవిఆర్ సెంటర్లో రోజు ప్రమాదాలను బారిన పడి అనేక మంది చనిపోతున్నారని కొద్ది రోజుల కిందట బలభద్రపురం గ్రామానికి చెందిన వ్యక్తి కూడా చనిపోవడం జరిగిందని, జేవిఆర్ సెంటర్ దాటిన తర్వాత వే బ్రిడ్జి వద్ద అండర్ పాస్ బ్రిడ్జి త్వరీత గతిన పూర్తిచేసి, ప్రమాదాలు నివారించేందుకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగ్గంపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అటు ఇటు ఉన్న సర్వీస్ అప్రోచ్ రోడ్లు డబల్ రోడ్లుగా విస్తరించి ట్రాఫిక్ జామ్ ను తగ్గించాలని అన్నారు. ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ వారు తక్షణం స్పందించాలని అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గత్కారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు కి వినతి పత్రం అందజేస్తామని అదేవిధంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబుకి కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారం





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలంలో జగ్గంపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కు పుత్ర సమానుడిగా పేరుపొందిన జీను మణిబాబు ను ఇటీవల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పై జగ్గంపేట మండలం ప్రజలు, టిడిపి శ్రేణులు, ఆయన స్నేహితులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ప్రతిరోజు ఏదో గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మంగళవారం జగ్గంపేట నియోజవర్గ కమ్మ సంఘం ఆధ్వర్యంలో మణి బాబుకి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూమండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ కూటమి ప్రభుత్వం విజయం సాధించేందుకు అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. నాకు శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో కురుకూరి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఈర్పిన శ్రీను, బొడ్డు గణేష్ రావు, సాయిరాం శ్రీను, కందుల వీరబాబు, కందుల ప్రకాష్, గంగరాజు, దాసరి శ్రీనివాస్, కందుల దుర్గాప్రసాద్, కందుల బుల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ రి ఎక్సెస్ మెంట్



**చెరుకుపల్లి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ అమ్మిరెడ్డి రజిని మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ రద్దు లేదా పెన్షన్ రకం మార్పుతో నోటీసు పొందిన వారు ఏదైనా ఆపిల్ చేసుకోవాలి అనుకుంటే ఎంపీడీవో కార్యాలయంలో దిగువ డాక్యుమెంట్స్ అందించి ఆపిల్ చేసుకోవచ్చు ఆపిల్ కోరుతూ అర్జీ ఎంపీడీవో గారికి రాయాలి ఎక్స్ రోక్స్ పెన్షన్ రద్దు/ పెన్షన్ మార్పు నోటీసు సదరం సర్టిఫికెట్ పాతది సదరం సర్టిఫికెట్ కొత్తది అలాగే పెన్షన్ దారునికి సంబంధించిన ఏవైనా హాస్పటల్ చికిత్స పొందిన పొందుతున్న డాక్యుమెంట్స్ ఏవైనా ఉంటే అవి అఫీలు చేసుకున్న వారికి ఎంపీడీవో గారి లాగిన్ నుండి మరొకసారి రిసెస్మెంట్ కు నోటీసు జారీ చేస్తారు పింఛన్దారులు మరొకసారి రిసెస్మెంట్ కొరకు హాజరు కావాల్సి ఉంటుంది. జిల్లా ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు ఎంపీడీవో గారి ద్వారా రిసెస్మెంట్ మెంట్ కు వెళ్లామని నోటీసు ఇచ్చిన తర్వాత నిర్దేశించిన హాస్పటల్ మాత్రమే వెళ్లాల్సి ఉంటుందన్నారు జాతీయ మహిళా చైర్మన్ ఏపీ రాష్ట్ర దివ్యాంగుల అధ్యక్షురాలు బీసీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అమ్మిరెడ్డి రజిని ఆర్టిఐ సమాచార కార్యకర్త మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా

## మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ను ఘనంగా సత్కరించిన మన్యం వారి పాలెం టిడిపి నాయకులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక జీవీఆర్ అపార్ట్మెంట్లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మన్యం వారి పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యువ నాయకులు జీనుమణి బాబును మండల టిడిపి అధ్యక్షుడిగా నియమించిన సందర్భంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు విచ్చేసామని అన్నారు. మణిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాబోయే 2029 ఎన్నికల్లో మీ అందరి సహకారంతో మళ్ళీ ఘన విజయం సాధించేందుకు ఇప్పటినుంచి కష్టపడి పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోట్రూ కృష్ణ,పోట్రూ రాముడు, బొడ్డు బుజ్జి, కొంద్రపు ప్రసాద్, దేవర లోవ ప్రసాద్, తంగేళ్ళ కృష్ణ, గండికోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ నోటీసుల అప్పీల్ విధానం



**చెరుకుపల్లి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ప్రస్తుతం పొందుతూ అర్హులైన కూడా అనర్హుల నోటీసు అందుకున్న వికలాంగులైన పింఛనుదారులు ఆసుపత్రికి వెళ్లకుండా నేరుగా సంబంధిత ఎంపీడీవో ఎంసి వారి వద్ద ఆపిల్ కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఉంటుంది సంబంధిత అధికారులు ఆపిల్ వివరాలు వెబ్సైట్లో అప్లోడ్ చేస్తారు పిడి డిఆర్ డి ఏ వారు జిజిహెచ్ డి సి హెచ్ ఎస్ మెడికల్ సూపర్డెంట్ వారితో కోఆర్డినేట్ ఆపిల్ చేసుకున్న వారికి మరల షెడ్యూల్ వేస్తారు ఆపిల్ చేసుకున్న పింఛన్దారులకు మరల రీ అసిస్మెంట్ కొరకు ఆసుపత్రికి ఇచ్చిన తేదీ సమయంతో కూడిన నోటీసు సచివాలయ సిబ్బంది ద్వారా ఇవ్వటం జరుగుతుందని ఎంపీడీవో మెహబూబ్ సుభాని తెలియజేశారు

## సర్వేపల్లిలో హోరెత్తిన రైతు సంతోషం



**సర్వేపల్లి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** సోమిరెడ్డి పిలుపుతో వందలాదిగా రోడ్డెక్కిన రైతు రథాలు900 ట్రాక్టర్లతో రాష్ట్రంలోనే రికార్డు సృష్టించిన సర్వేపల్లి అన్నదాత సుఖీభవ %-% పీఎం కిసాన్ విజయోత్సవం వెంకటాచలం సమీపంలోని ఇసుక డంపింగ్ యార్డు వద్ద నుంచి ఎర్రగుంట టోల్ ప్లాజా దగ్గరలోని కమ్యూనిటీ హాలు వరకు సాగిన భారీ ర్యాలీ విజయోత్సవాన్ని ముందుండి నడిపించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు, టీడీపీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంప్రదాయ పంచెకట్టుతో విజయోత్సవంలో ఉత్సాహంగా భాగస్వాములైన అన్నదాతలు

## టిడిపి మండల అధ్యక్షులు జీను మణి బాబు ని ఘనంగా సత్కరించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణి బాబును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించిన జ్యోతుల నెహ్రూ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు అనంతరం నూతనంగా నిర్మాణమైన షాపులకు జీడిమణి బాబు చేతుల మీదుగా తాళాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో నూతనంగా మండల టిడిపి అధ్యక్షులుగా నియమితులైన మాకు అత్యంత ఆప్తులు జీను మణిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించేందుకు విచ్చేసామని నాయకత్వంలో మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవ్వడానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా రాజమండ్రి రోడ్ లో మా షాపులు 20 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులకు గురైన మాకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విజయం సాధించిన తర్వాత మా షాపులు నిర్మాణానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన జ్యోతుల నెహ్రూకి జ్యోతుల నవీన్ కి మా షాపు యజమానులు అందరూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కింతాడ రాజు, కందుకూరి రమణ, ముక్క రాజు, నాని, రమణ, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## చెరుకుపల్లి మండలంలో సామాజిక తనిఖీ బృందం




**ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు %ూూూ% డైరెక్టర్ %+%.శ్రీకాంత్ గారి పర్యవేక్షణలో బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం నందు సామాజిక తనిఖీ బృందం %×జుజ% ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్బృందం ద్వారా ఉపాధి శ్రామికుకు ఉపాధి హామీ పథకం యొక్క హక్కులు రాజీలేని అంశాలు ఎంపిక చేయబడిన పనులు సామాజిక తనిఖీ గురించి గ్రామ సభ అవగాహనా ర్యాలీలు నిర్వహించనున్నారు దీనిలో భాగంగా యస్ ఆర్పి లు %ూ% విజయ భాస్కర్ మరియు %ఎ% కనకరావు గారు మరియు డి ఆర్ పిల బృందం ముందస్తు సమాచారం మేరకు ఏ పి ఓ ఎ మాలతీ గారి సమక్షంలో గౌరవ యం పి డి ఓ షేక్ మెహబూబ్ సుభాని గారికి సమాచారం ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లి 100 రోజులు పని కల్పించాలని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని కూటమి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును పెరిగిన వేతనాలను వివరించే విధంగా ఈ కార్యక్రమాలలో ఆయా ఆయా గ్రామ పంచాయతీల ఉపాధి శ్రామికులు ఎక్కువ మొత్తంలో భాగస్వామ్యం కావాలని తెలియజేయాడమైనది.

# తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతి








ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను

పరిష్కరిస్తా ఎమ్మెల్యే నెహ్రూ హామీ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో ప్రభుత్వం ఉచిత బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికులకు జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్నామని తమ సమస్యలను పరిష్కరించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ను మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధి కల్పించేందుకు కృషి చేయాలని 40 సంవత్సరాలకే పెన్షన్ ఏర్పాటు చేయాలని, చదువుకున్న ఆటో కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని ఇలా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వంతో మీ సమస్యలు మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తానని ముఖ్యంగా చంద్రబాబు ఉచిత బస్సు ప్రకటించినప్పుడే ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000 రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నుంచి నియోజకవర్గంలో ఉన్న 1700 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, తోపాటు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి ప్రతి ఆటో డ్రైవర్ కు ఇన్సూరెన్స్ కల్పిస్తామని ప్రభుత్వం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలం, ప్రభుత్వ రుణంతో ఇల్లు నిర్మించుట అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, భూపాలపట్నం ప్రసాద్, దేవరపల్లి మూర్తి, బొల్లం రెడ్డి రామకృష్ణ, రాయి సాయి, బద్ది సురేష్, వేములకొండ జోగారావు, పీల మహేష్, గల్లా రాము, య ర్రంశెట్టి మణికంఠ, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తి కి ఆదర్శం, అప్పన దొరబాబు

నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు "అప్పన దొరబాబు"

**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతోనే సంతృప్తి మానవత్వం చాటుకోవడంలో తనకు ఎవరూ చాటిలేరనే విధంగా నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు వ్యవహరిస్తూ ముందుకు సాగుతూ పలువురు మన్ననలు పొందుతు ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయంగా కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకొచ్చి సమస్య పరిష్కరించేంతవరకు వారి వెన్నంటే ఉంటూ భరోసా కల్పిస్తున్నారు. జనసేన పార్టీ ఆవిర్భవించి 12 ఏళ్లయినా నర్సీపట్నంలో జనసేన పార్టీ కార్యాలయం లేకపోవడంతో కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన దొరబాబు తన సొంత నివాస గృహాన్ని పార్టీ కార్యాలయంగా ఇటీవల జిల్లా పార్టీ అధ్యక్షుడు పెందుర్తి ఎమ్మెల్యేపంచకర్ల రమేష్ బాబు చేతుల మీదగా ప్రారంభించారు. జనసేన పార్టీలో సురికైన పాత్ర పోషిస్తూ పలువురిని ఆకర్షిస్తున్నారు



అదేవిధంగా గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట జడ్పీ హైస్కూల్లో తనతో పాటు పదవ తరగతి చదువుకున్న స్నేహితుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఇటీవల పాత కృష్ణ దేవి పేట గ్రామానికి చెందిన కయ్యం శ్రీలక్ష్మి ఆర్థికంగా ఇబ్బందుల గురవుతున్న విషయాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకున్న దొరబాబు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా స్నేహితులందరూ కలచుకునే ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి అయ్యే ఖర్చు అంతా దొరబాబు ఖర్చు చేస్తున్నారు. ఇటీవల తన స్నేహితుడు కృష్ణ దేవి పేట గ్రామానికి చెందిన పైల అప్పలనాయుడు అనారోగ్యంతో మృతి చెందడంతో స్నేహితులందరూ కలసి 33,000 రూపాయలు సేకరించడంతో తన వంతుగా మరో ఏడు వేల రూపాయలు జోడించి ఆ కుటుంబానికి అందించి ఆర్థికంగా తామున్నామంటూ భరోసా కల్పించారు. ఇలా రాజకీయంగానే కాకుండా సామాజిక స్పృహతో ముందుకు సాగుతున్న దొరబాబును పలువురు పొగడ్తలతో ముంచేత్తుతున్నారు. ఇలాగే భవిష్యత్తులో సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పలువురు రాజకీయ నాయకులు తన తోటి చిన్ననాటి స్నేహితులు కోరుకుంటున్నారు

# యువతి, యువకులు హెచ్ఐవి /ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి




డా// రాధిక ప్రోగ్రాం ఆఫీసర్ (ఎయిడ్స్ లెప్రసీ)




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో 5%ఖ% రెడ్ రన్ నిర్వహించడం జరిగింది. . ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ. యువతలో హెచ్ఐవి/ ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని. అప్పుడే వారు దాన్ని బారిన పడకుండా ఉంటారని తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అవగాహన కొరకు ప్రతి సంవత్సరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా విద్యార్థులకు రెడ్ రన్ (5కే) స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈరోజు కళాశాల విద్యార్థులకు సౌత్ క్యాంపస్లో 5%ఖ% రెడ్ రన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీలలో పురుషుల విభాగంలో సౌత్ క్యాంపస్ కు చెందిన శ్రీకాంత్ పీజీ విద్యార్థి మొదటి స్థానం (క్యాష్ ప్రైజ్ 1000 రూపాయలు)అలాగే శ్రీశైలం పీజీ విద్యార్థి రెండవ స్థానం (క్యాష్ ప్రైజ్ 500 రూపాయలు) అలాగే మహిళల విభాగంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ చెందిన గద్దం వార్ మమత, మొదటి స్థానం క్యాష్ ప్రైజ్ 1000 రూపాయలు) కుమ్మరి సింధు ద్వితీయ స్థానం (క్యాష్ ప్రైజ్ 500 రూపాయలు గెలుచుకోవడం జరిగింది. జరిగింది(ఇందులో సౌత్ క్యాంపస్ విద్యార్థులు, ఆర్కె డిగ్రీ కళాశాల, మంజీరా డిగ్రీ కళాశాల, ఎస్ ఆర్ కె డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ , హెచ్ ఓ డి సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ డాక్టర్ అంజయ్య , జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ ప్రోగ్రాం మేనేజర్ చల్ల.సుధాకర్ , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, జ్యోతి, రాణి, దివ్య, రుచిత, బాలకృష్ణ, సాయి, క్యాంపస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# మహాదేవ్ పూర్ పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయించండి

యువ నాయకుడు భాగాళ్ల నరసింహ

ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించిన బాగళ్ల నర్సింహా

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేలా చూడాలని గ్రామ యువ నాయకుడు బాగళ్ల నరసింహ్మ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కోరారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బాగళ్ల నరసింహ కలుసుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడిలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడను నిర్మించేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విడతలో ప్రహరీ గోడల నిర్మాణాలను కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం యువ నాయకుడు నరసింహ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలకు, అంగన్వాడికి ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారనే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ



ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు...

## వసూలి ముద్దు అభివృద్ధి వద్దు మున్సిపల్ సిబ్బంది తీరు






**భీంగల్ ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో బడా భీంగల్ రోడ్డు 9వ వార్డు గల రోడ్డు లొందలు బురదతో ప్రజలకు దర్శనమిస్తుంది వార్డు ప్రజలు రోడ్డు నుంచి వెళ్లాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు బురదలో వాహనం తప్పు ఎక్కడ పడుతము తెలియటం లేదని ఇక్కడి నుంచి వెళ్లే ప్రజలు పెద్ద మసీదు వైపు నుంచి వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ తీర్చే ఎంతో అభివృద్ధి చేస్తున్నామని పేపర్ల వార్తల తప్ప వాస్తవంగా ఏం చేసింది లేదని ప్రజలు గుసగుసాలు అంటుంద్రు ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది కళ్ళు తెరిచి మా వాడు ఒక రోడ్డుని బాగు చేయాలని పత్రిక ద్వారా తెలియపరుస్తున్నాం వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీ అధికారుల దేని ప్రజలు చెబుతున్నారు ఆరు నెలల నుంచి ఎన్నోసార్లు మున్సిపల్ సిబ్బందిని చెప్పడం జరిగిందని ఇక్కడ నివాసం ఉన్నవాళ్లు చెప్పడం జరిగింది (9) వార్డుకి కౌన్సిలర్ లేక చెప్పిన ఎవ్వరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలంలో రోడ్ల పైన వర్షం నీళ్లు ఆగడం వలన నివాసం ఉన్న ప్రజలు రోగిని బాట పడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మలేరియా డెంగీ లాంటి విశ్వ జ్వరాలు దోమల పట్ల వస్తాయని నివాసం ఉన్న ప్రజలు భయాందోళానికి గురవుతున్నారని చెప్పడం జరిగింది మున్సిపల్ అధికారులు ఏం చేస్తారో చూడాల్సిందే

## ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సదాశివనగర్ మండల యూనియన్ సభ్యులు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె కి కొబ్బరికాయ కొట్టి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు లడ్డు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి శ్రీకాంత్, మాజీ అధ్యక్షులు దీకొండ శ్రీధర్ ,సాయిబాబా , వేణు ,శ్రీకాంత్ రెడ్డి ,ప్రశాంత్, వంశీ, రవితేజ, సాయి పాల్గొన్నారు.

## లిక్విడ్ యూరియాతో అధిక దిగుబడులు

దోమకొండ మండల వ్యవసాయ అధికారి మణిదీపిక..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోను యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందని దీని రవాణా నిర్మ వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందని దోమకొండ మండల వ్యవసాయ అధికారి మణిదీపిక అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా రైతుల అవగాహన సదస్సులో మాట్లాడుతూ. లీటర్ నీటిలో నాలుగు ఎంఎల్ నానో యూనియన్ కలిపి స్ప్రే చేయాలని, డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎం.ఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎం ఎల్ సరిపోతుందని అన్నారు. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా బిజెపి గానీ వాడాలని పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని సూచించారు. పత్తి కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి తర్వాత నన్ను యూరియా స్ప్రే చేయాలని అన్నారు. పత్తి కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ , బీజేపీ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . "మదన్ మోహన్ నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చూడని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేవలం 20 నెలల్లోనే సాధ్యమైంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ నియోజకవర్గంలో భాగస్వాములు కావాలని, ప్రజల సేవలో మదన్ మోహన్ తో కలిసి పనిచేయాలని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ రఫీయుద్దీన్, మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం యాదవ్, సంగయ్య, దేవేందర్ రెడ్డి ,నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్ల పునరుద్దరణకు కూటమి ప్రభుత్వం కృషి

-వైకాపా పాపం.. వికలాంగులకు శాపం

-ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు



**రాజమహేంద్రవరం, ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** గత వైకాపా నిర్వాకం వల్ల వికలాంగుల పింఛన్లు తొలగింపబడ్డాయని, వాటిని పరిశీలించి పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన స్థానిక 3వ వార్డు సుబ్బారావు పేటలో 6, 7 సచివాలయ కార్యాలయంలో పింఛను అందని బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం వికలాంగుల పింఛన్ల విషయంలో సజావుగా వ్యవహరించక పోవడం వల్ల నేడు వికలాంగుల పింఛన్లు తొలగింపునకు గురయ్యాయని, ఆ పోకడ వికలాంగులకు శాపంగా మారుతోందని ఆందోళన వ్యక్తం వ్యక్తం చేశారు. వికలాంగత 40 శాతం కంటే తక్కువగా ఉండడంతో సచివాలయం 6 పరిధిలో 9 మందికివికలాంగ పింఛన్లు నిలిపి వేశారని వివరించారు . వికలాంగత ఉన్న వారిని తిరిగి గుర్తించి సదరం సర్టిఫికెట్లు జారీ చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని , పింఛను తొలగించబడిన వారు అధైర్య పడవద్దని సూచించారు. పింఛన్ల పరిష్కారానికి సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ కృషి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకుడు జక్కంపూడి అర్జున్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నందమూరి పద్మజ మరణవార్త తీవ్రంగా కలచివేసింది : ప్రత్తిపాటి

- శ్రీమతి పద్మజ మరణం నందమూరి, దగ్గుబాటి కుటుంబాలకు తీరనిలోటు



**చిలకలూరిపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** "నందమూరి జయకృష్ణ సతీమణి, స్వర్గీయ నందమూరి తారకరామారావు పెద్దకోడలు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడి సోదరి సమానురాలైన నందమూరి పద్మజ మరణవార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. అనారోగ్య సమస్యలతో ఆమె ఈ లోకాన్ని వీడి వెళ్లిపోవడం మిక్కిలి బాధాకరం. దగ్గుబాటి వారి ఆడబిడ్డ.. నందమూరి వారి కోడలు అయిన పద్మజ మరణం ఇరు కుటుంబాలకు తీరని లోటు అనే చెప్పాలి. పద్మజ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఆమె కుటుంబసభ్యులకు, నందమూరి, నారా, దగ్గుబాటి అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి,4 గురు పేకాటరాయుళ్ళు అరెస్ట్



**ఆలమూరు, ఆగస్టు 19(అఖండ భూమి న్యూస్):** సోమవారం ఆలమూరు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామం పంటపొలాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై జి నరేష్ ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి 4 గురు పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.2000లు నగదును స్వాధీనం చేసుకున్నామని,వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9(1) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే శిక్షలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## తాండవ జలాశయాన్ని సందర్శించిన నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల తాండవ జలాశయాన్ని సోమవారం నర్సీపట్నం రెవిన్యూ డివిజన్ అధికారి వివి రమణ సందర్శించారు అనంతరం తాండవ నీటి నిలవలు సమిష్టిగా ఉన్నాయి లేదా అనేది తెలుసుకున్నారు జలాశయంలో ప్రస్తుతం 1600 క్యూసెక్కుల నీరు జలాశయములోకి వస్తుందని ప్రస్తుతం 375 అడుగులు మేర నీటి నిల్వలు ఉన్నాయని రైతులు అవసరార్థం 100 నుండి 200 నీరు విడుదల చేస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ డి ఈ అనురాధ నాతవరం మండల తాసిల్దార్ ఏ వేణుగోపాల్ ఎంపీడీవో ఉషశ్రీ చమ్మ చింత మాజీ ఎంపిటిసి కాసపు నూకరాజు నాతవరం అప్పన సత్యనారాయణ ఇరిగేషన్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలకు పూరి గుడిసె నేలమట్టం

ప్రభుత్వమే ఆదుకోవాలి బాధితుడు సింహాచలం



**కొయ్యూరు అల్లూరు జిల్లా ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** తుఫాను కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పూరీ ఇల్లు నేలమట్టం అయ్యింది. మండలంలో వెలగల పాలెం గ్రామానికి చెందిన సుర్ల సింహాచలంకు చెందిన పూరిగుడిసె వర్షాలకు పూర్తిగా తడిసి పోవడంతో మంగళవారం రాత్రి కుప్ప కూలిపోయింది. ఇల్లు కోల్పోయిన బాధితుడు నిరుపేద వ్యక్తి కావడంతో ఈ విషయాన్ని పంచాయతీ వీఆర్వో చిరంజీవి దృష్టికి తీసుకువెళ్లనట్లు టిడిపి నాయకులు ఇరవాడ సత్యనారాయణ తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి బాధితుడు సుర్ల సింహాచలానికి పక్కా గృహం మంజూరయ్యే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు చేపడతారని కోరుతున్నట్లు తెలిపారు

## కూలిన ఇల్లును పరిశీలించిన మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. ఇటీవలి కురిసిన వర్షాలకు దోమకొండలో కూలిపోయిన వైట్ల గంగవ్వ ఇంటిని మంగళవారం మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు. కూలిన ఇల్లు విషయమై తాసిల్దారు, గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు, రాకాపరంగా వారికి ఏదైనా వచ్చే ఆర్థిక సహాయాన్ని తొందరలో ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయిస్తామని మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఇందిరమ్మ కమిటీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి వారు భరోసా ఇచ్చారు.

## ఇండియా ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని ఇండియా కూటమి ఖరారు చేసింది. తమ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పని చేశారు.

## బీహార్‌లో తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలు వెల్లడించిన ఎలక్షన్ కమిషన్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టి, 65 లక్షల మంది ఓటర్ల వివరాలు తొలగిస్తున్నట్లు ప్రకటించిన ఈసీ తొలగించిన ఓటర్ల జాబితాను బహిర్గతం చేయాలని ఎలక్షన్ కమిషన్‌కు సుప్రీంకోర్టు ఆదేశం జారీ చేసిన విషయం తెలిసిందే.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయం నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన...



**రంగారెడ్డి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నేడు20వ తేదీన బుధవారం రోజున ఉదయం 9 ఉదయం గంటలకు గచ్చిబౌలి లోని జి పి ఆర్ ఏ క్వార్టర్స్ రోడ్డు లో గల తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలందరికీ ,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు అధికారులకు,నాయకులకు ,కార్యకర్తలకు, మహిళ సోదరీమణులకు,వార్డ్ మెంబర్లకు,ఏరియా కమిటీ ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు,శ్రేయభిలాషులకు,అభిమానులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు తెలియచేయునది ఏమనగా రేపు అనగా 20వ తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలి లోని జి పి ఆర్ ఏ క్వార్టర్స్ రోడ్డులోగల తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు

అఖండ భూమి

బుధవారం 20-08-2025

## కన్నబాబుకి పితృ వియోగం పట్ల

ఎమ్మెల్సీ బొత్స, మాజీ ఎంపీ భరత్ సంతాపం





**రాజమహేంద్రవరం, ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, వైసిపి నేత కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ మరణం పట్ల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ తీవ్ర సంతాపం తెలిపారు. సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న మిథున్ రెడ్డితో ములాఖత్ అనంతరం కన్నబాబుకి పితృవియోగం కల్గిన విషయం తెల్సి, నేరుగా కన్నబాబు నివాసానికి బొత్స తో పాటు భరత్ తదితరులు చేరుకున్నారు. సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కాకినాడ రూరల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా కురసాల సత్యనారాయణ సేవలందించారని కొనియాడారు. కన్నబాబుకి, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, వైసిపి నేతలు కూడా అక్కడకు చేరుకొని శ్రద్ధాంజలి ఘటించారు.

## శ్రీరామ్ నగర్ లో నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన యూనియన్ బ్యాంక్...





**రాజమహేంద్రవరం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** యూనియన్ బ్యాంక్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి రాజమహేంద్రవరం, శ్రీరామ్ నగర్ లో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శ్రీమతి షాలినీ మీనన్, జోనల్ హెడ్ విశాఖపట్నం, రీజినల్ హెడ్ విశ్వేశ్వరరావు రాజమహేంద్రవరం, డిప్యూటీ రీజనల్ హెడ్స్ మనోజ్, నిర్మల జ్యోతి, ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు, సంస్థ నిర్వాణాధికారి సతీష్ కుమార్, మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఈ బ్రాంచ్ ను రాజమహేంద్రవరం శ్రీరామ్ నగర్ లో ప్రారంభించాము, ఉన్నత ప్రమాణాలతో పూర్తిస్థాయిలో సేవలు జరుగుతాయి అని అన్నారు, ఏటీఎం, త్వరలో ప్రారంభమవుతుంది, ఈ కార్యక్రమంలో లోకల్ బ్రాంచ్ మేనేజర్లు, యూనియన్ లీడర్స్, రిటైర్డ్ స్టాఫ్, విఐపి కస్టమర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎలక్షన్ కమిషన్ తగు విధమైన చర్యలు తీసుకొని దేశ ప్రజల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది

-బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ





**రాజమహేంద్రవరం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక రాజమహేంద్రవరం ఎస్ కె వి టీ స్కూల్ నుండి నందం గణిరాజు సెంటర్ మీదుగా మీదుగా జాంపేట గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీ ధర్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ దారి పొడవున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాలేపల్లి మురళీ మాట్లాడుతూ... దేశంలో బిజెపి పాలన నడుస్తున్నదని దానికి కారణం ఓట్లు చోరీ చేయడంలో మోడీ పాత్ర ఎక్కువగా ఉందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకే ఈ కొవ్వొత్తి ర్యాలీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. అందులో భాగంగానే తూర్పుగోదావరి జిల్లాలో పలుచోట్ల కొవ్వొత్తి ర్యాలీ చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.. కూటమి ప్రభుత్వంలోని బిజెపి ఉండటం ఆంధ్ర రాష్ట్రంలో ఎలక్షన్ విధి విధానాలపై ఎలక్షన్ కమిటీ సరైన స్పందించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కాపాడాలని, ప్రజాస్వామ్యాన్ని నేర్పాలని బాలేపల్లి మురళి కోరారు. కొవ్వొతుల ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు కొవ్వూరు శ్రీనివాస్, చింతాడ వెంకటేశ్వరరావు, చామర్తి లీలావతి, ఇజ్జరవుతూ సత్యనారాయణ, మహమ్మద్ అలీ, బండారు వెంకన్న, రాజు, వీర్రాజు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేష్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సుందరీకరణగా ఆర్యాపురంలో ఉన్నత ప్రమాణాలతో ప్రజల సేవల నిమిత్తం ఆధునీ కరించిన యూనియన్ బ్యాంక్







**రాజమహేంద్రవరం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కస్టమర్ల సౌకర్యార్థం ఉన్నత ప్రమాణాలతో, ఆర్యపురంలో ప్రజల బ్యాంకింగ్ సేవలు నిమిత్తం, యూనియన్ బ్యాంకు ను ఆధునీకరించారు, ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శ్రీమతి షాలినీ మీనన్ జోనల్ హెడ్ విశాఖపట్నం, రాజమహేంద్రవరం రీజినల్ హెడ్ విశ్వేశ్వరరావు మరియు డిప్యూటీ రీజినల్ హెడ్స్ మనోజ్, నిర్మల జ్యోతి, ఆధ్వర్యంలో ఘనంగా యూనియన్ బ్యాంకును, ప్రజల సేవలు నిమిత్తం, ప్రారంభించడం జరిగింది, సంస్థ నిర్వహణ అధికారి కె, నాగ శేషు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ను ఆర్యపురంలో 1984లో స్థాపించడం జరిగింది ఇప్పటికీ సుదీర్ఘంగా 41 సంవత్సరాలు ఆర్యపురంలో విశేషంగా బ్యాంకు సేవలు, అందించడం జరిగిందని అన్నారు, కస్టమర్లు సౌకర్యార్థం న్యూ ఫర్నిచర్ ఉన్నత ప్రమాణాలతో ఆధునీకరించడం జరిగిందన్నారు, బ్యాంకు సేవలను గుర్తు చేసుకుంటూ కొంతమంది ఓల్డ్ కస్టమర్స్ వారి యొక్క అనుభూతిని, బ్యాంక్ సేవలు గురించి జోనల్ మరియు రీజనల్ డిప్యూటీ అధికారులతో బ్యాంకు సిబ్బందితో పంచుకున్నారు, మరియు ఇక్కడ లాకర్ సదుపాయం మరియు బి ఎన్ ఏ చెక్కులు క్లియరెన్స్, సత్వరమే లోన్ సాంక్షన్ చేయడం అదేవిధంగా గోల్డ్ లోన్స్ సదుపాయం కలదు అని బ్రాంచ్ మేనేజర్ కే, నాగ సాయి మీడియా పరంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో లోకల్ బ్రాంచ్ మేనేజర్లు, యూనియన్ బ్యాంక్ లీడర్స్, రిటైర్డ్ స్టాఫ్, మరియు విఐపి కస్టమర్స్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే ను అరెస్ట్ చేయాలి

- అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించిన టిడిపి నేతలు
- అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ
- సూత్రధారులు, పాత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలని కూటమి నేతలు డిమాండ్



**కావలి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. టిడిపి నేతల నిరసన కార్యక్రమంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి అన్నవరం క్వారీ వద్దకు వస్తున్నారన్న సమాచారం అందుకొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మారణాయుధాలతో దాడి చేయాలని, డ్రోన్ల సహాయంతో ఎమ్మెల్యే ని కనిపెట్టాలని కుట్ర పన్నడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమం మారిపోవడం, క్వారీకి వెళ్లక పోయేసరికి ప్రమాదం తప్పిందని, అక్కడ ఉన్న సిబ్బందిపై దాడికి దిగడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే అనుచర్ల చేతిలోని మారణాయుధాలను, వారి అనుచరులు కొంతమందిని అదుపులో తీసుకోవటం జరిగిందని తెలిపారు. నిందితులు కొంతమంది మాత్రమే దొరకటం జరిగిందని, మరి కొంతమంది పారిపోవటం జరిగిందని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని, అలాగే ఈ ఘటతో ప్రమేయం ఉన్న వారి అనుచరుల మొత్తాన్ని అరెస్ట్ చేయాలన్నారు. ప్రశాంతమైన కావలిని హత్యా రాజకీయాలకు నిలయం చేస్తారా? అంటూ రెక్కీ ఘటనపై టీడీపీ నేతలు భగ్గుమన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి హింసాత్మక, విధ్వంసక ఆలోచనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమంటు ఆయన ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మహాజన సైన్యం సురేంద్ర, పెద్ద ఎత్తున తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పీ-4 అమలుతో ఆర్థిక, సామాజిక అసమానతలకు స్వస్తి : ప్రత్తిపాటి

- రాష్ట్రంలో పేదరిక నిర్మూనలతో పాటు... ఏపీ ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు
- మాటలు తప్ప చేతలకు పనికిరానే వారే పీ-4ను తప్పుపడుతున్నారు..
- అసాధ్యాలను ఆచరణ సాధ్యం చేయడమే చంద్రబాబు విశ్వసనీయత



**చిలకలూరిపేట ఆగస్టు 19( అఖండ భూమి న్యూస్):**"ప్రజారంజక పాలనతో కూటమిప్రభుత్వం ఏడాదిలోనే ప్రజల మనసులు గెలిచింది. సూపర్ -6 అమలుతో అన్నివర్గాల ఆదరాభిమానాలు పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిపనులు పరుగులు పెట్టిస్తున్నారు. పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణతో పాటు మరోపక్క పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఆయన ఆలోచనలు వేగంగా అమల్లోకి వస్తున్నాయి. దానిలో భాగంగానే పీ-4 కార్యాచరణ దిశగా ముఖ్యమంత్రి సన్నద్ధమయ్యారు.

**రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సదుద్దేశంతో, గొప్ప ఆశయంతో చేపట్టిన పథకమే పీ-4 ( దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల కోసం) ఈ పథకం అమలుతో రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని దశలవారీగా రూపుమాపాలన్నదే ప్రభుత్వ ఆలోచన. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేలా చేయాలన్న సంకల్పం దిశగా ప్రభుత్వం సాగుతోంది. సంపన్నుల్ని పేదల్ని ఒకతాటిపైకి తీసుకొచ్చి, వారిమధ్య ప్రభుత్వం వారధిగా ఉండి.. పేదకుటుంబాలకు అవసరమైన ఆర్థిక, ఇతర సహాయ సహకారాలు అందించి, ఆయా కుటుంబాల్లోని వారికి అన్నివిధాలా చేయూతనిచ్చి, వారికి అండగా నిలవడమే ఈ పీ-4 ప్రధాన లక్ష్యం. అధికాదాయం ఉన్న సంపన్నవర్గాలు తమకు తోచినవిధంగా పేదలకు సాయం చేయడం ద్వారా, ఆర్థిక అసమానతలు తగ్గించి పరోక్షంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించినవారు అవుతారు. పథకం అమలుతో 2029 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, 2047 నాటికి దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ కీలకభూమిక పోషించాలన్నదే చంద్రబాబు ప్రధాన లక్ష్యం. అసాధ్యాలను ఆచరణ సాధ్యం చేసిన చంద్రబాబు అనుభవంతో ఆయన ఆశయం నెరవేరి.. పేదల జీవితాల్లో గొప్ప మార్పులు రావాలని ఆకాంక్షిస్తూ..... పీ-4 అమల్లో మనమూ భాగస్వాములవుదాం.

**మాటలు తప్ప ...చేతలకు పనికిరాని వారే పీ-4 ని తప్పుపడుతున్నారు.**

పీ-4 అమలు అసాధ్యమంటూ... పేదరికం ప్రామాణికాలను తప్పుపడుతూ, రాష్ట్రంలో కోటికి పైగా పేద కుటుంబాలున్నయని చెబుతున్న వారు, గతంలో ఐదేళ్లు అధికారంలో ఉండి పేదరిక నిర్మూలను ఏంచేశారో ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో ఒక్క నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలోకి తీసుకురాలేని అసమర్థులుగా మిగిలిపోయారు. అదేపేదలిచ్చిన అధికారంతో రాష్ట్రాన్ని లూఠీ చేసి, లక్షలకోట్లు కొల్లగొట్టారు. అలాంటి వారు మాటలకు తప్ప.. చేతలకు పనికిరారని అర్థంచేసుకున్నారు కనుగే.. ప్రజల వారిని 11 స్థానాలకు పరిమితం చేశారు. చంద్రబాబుపై ఉన్న అసూయ, అక్కసును... ప్రభుత్వంపై.. వ్యవస్థలపై.. పథకాల అమలుపై చూపినంత కాలం వారి ఆలోచనల్లో మార్పురాదు. ప్రజల సంతోషాన్ని భరించలేని వారి సంకుచిత మనస్తత్వాలే వారిని శాశ్వతంగా సమాజానికి.. రాష్ట్రానికి, చివరకు తమచుట్టూ ఉన్నవారికి కూడా దూరం చేస్తాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

## ఫ్లెక్సీల నిషేధం నిర్ణయాన్ని ఉప సంహరించాలి..



-అఖిల పక్ష సమావేశంలో నాయకుల డిమాండ్




**రాజమహేంద్రవరం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరం నగరంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నగరపాలకసంస్థ తీసుకున్న ఏక పక్ష నిర్ణయంపై రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. స్థానిక ఎపి పేపర్‌మిల్లు ఎదురుగా ఉన్న కృష్ణ సాయి కళ్యాణ మండపంలో రాజమహేంద్రి వారసత్వ సంపద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ దేశిరెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు జే.టి.రామారావు, రాష్ట్ర బీసీ నాయకులు కే.కే. సంజీవరావు, పిసిసి సభ్యులు బెజవాడ రంగారావు, ఏపీ పేపర్ మిల్ రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్.వి.వి.రెడ్డి, ఎన్.అప్పారావు, చుండ్రు సత్య వీరభద్రరావు, బి.అప్పారావు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్, మాదిరాజు శ్రీనివాస్, సాయిబాబా, శ్రీపాద సుబ్రమణ్యం, తాడి సూరిబాబు, దూర్వాసుల సత్యనారాయణ, సురేష్, శ్రీనివాస్, రమణ తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు నగరంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేస్తుంటే అవి తొలగించకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఫ్లెక్సీలు పెడితే అనుమతి తీసుకోవాలని, జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేయడం సరికాదన్నారు. ఏ కార్యక్రమం చేసుకున్నా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సర్వసాధారణంగా మారిందని, అధికారులు పర్యావరణానికి హాని అంటూ ఏకపక్షంగా నిషేధం విధించడంపై మండిపడ్డారు. నగరంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థలను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం చెయ్యని అధికారులు ఈ విధంగా ఫ్లెక్సీల నిషేధం అంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నిర్ణయం ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని, అందరూ లక్షల రూపాయలు చెల్లించి హోర్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు వీలుకాదన్నారు. రోడ్ల కూడళ్లు, ఆలయాలు, ఆసుపత్రుల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నిబంధన విధించారని మరీ ఇంకెక్కడ ఏర్పాటు చేసుకోవాలని ప్రశ్నించారు. నగరంలో ఉన్నంత కాలుష్యం ఎక్కడా ఉండదని, గోదావరి నీరు పేరుతో మలమూత్రాలు తాగుతున్నామని, దీనిపై ఎన్ని ఉద్యమాలు చేసినా ఏ రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వాలు స్పందించిన పాపాన పోలేదని టీకే విశ్వేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ఫ్లెక్సీల నిషేధం నిర్ణయంపై ఇన్‌చార్జ్ కమీషనర్, కలెక్టర్ ప్రశాంతిని కలిసి అఖిల పక్షం తరపున విన్నవిస్తామని తెలిపారు. తక్షణం ఆమె స్పందించకపోతే వచ్చే సోమవారం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు టీ.కే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన




**రాజమహేంద్రవరం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఓటర్ల లిస్టులో బిజెపి ప్రభుత్వం చేసిన అవక తవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి కే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో "ఓట్ చోర్ - గద్దే చోడ్, నినాదంతో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ శ్రేణులు భారత ఎన్నికల కమిషన్ లో జరుగుతున్న ఓట్లు చోరీపై నిరసన తెలిపారు. సోమవారం రాత్రి రాజమండ్రి కోట గుమ్మం శివుని బొమ్మ సెంటర్ నుంచి పాత కూరగాయల మార్కెట్ వద్ద గల గాంధీ, నెహ్రూ విగ్రహాల వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కె. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈడిని ( ఎన్ఫోర్స్మెంట్) అడ్డుపెట్టుకొని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ ద్వారా భారీ మెజార్టీతో గత దశాబ్ద కాలంగా భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నారని ఆరోపించారు. ఈ అవకతవకలలో అనేక అంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఒకే డోర్ నెంబర్ మీద 60 మంది ఓట్లు సృష్టించారని, జీరో నంబర్ డోర్ నెంబర్ పై వందలాది ఓట్లు నమోదు చేశారని తెలిపారు. నరేంద్ర మోడీ మ్యానుఫ్యాక్షన్ తో ఎన్నికల సంఘం అధికారులు తోత్తుల్లా వ్యవహరించారని విమర్శించారు. బీహార్ ఎన్నికలలో ఊహించన విధంగా లక్షలాదిమంది ప్రజలు రాహుల్ గాంధీ వెంట నడిచారని పేర్కొన్నారు. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ విధాన పరంగా 75 సంవత్సరాలు నిండిన వ్యక్తులు రాజకీయాల నుంచి తప్పుకోవాలనే విధానాన్ని అవలంబిచాలని తెలిపారు. ఈ విధానంతోనే మాజీ బీజేపీ నాయకులు ఎల్.కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి లు రాజకీయాలనుంచి తప్పుకున్నారని గుర్తు చేశారు. నరేంద్ర మోడీకి ఆత్మాభిమానం ఉంటే వెంటనే గద్దిగాలని డిమాండ్ చేశారు. మోడీ అధికారంలో ప్రపంచ దేశాలతో శత్రుత్వం పెంచుకున్నాడని తెలిపారు. పాకిస్తాన్, అమెరికా, చైనా, రష్యా తదితర దేశాలు భారత్ కు వ్యతిరేకం అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అరిగెల అరుణ్ కుమారి మాట్లాడుతూ ప్రధాని మోడీ దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఒకే ఇంట్లో 400 నుంచి 500 మంది ఓటర్లు ఉండడం తోపాటు, జీరో డోర్ నెంబర్ పై దొంగ ఓట్లు ఉండడం ఎన్నికల కమిషన్ ను మాన్ ప్లైట్ చేసి ఎన్నికలలో విజయం సాధిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మోడీ ఎలక్షన్ కమిషన్ ను అడ్డుపెట్టుకొని అక్రమాలు జరిపించి ప్రధానమంత్రి అయ్యారని, మోదీ వల్ల భారత దేశ పరువు ప్రపంచ దేశాలలో క్షీణించిపోతుందని వెంటనే మోదీ గద్ది దిగిపోవాలని అన్నారు. ఈ కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ అరిగెల అరుణకుమారి, తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత సరదా, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తి బుల్లి రెడ్డి, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, పిసిసి కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, సెక్రెటరీ ఐ.ఎన్.టి.యూ.సీ జిల్లా అధ్యక్షులు జే.టి. రామారావు, కాకర హరిబాబు, వెలగా రామకృష్ణ, గుత్తికొండ సూరిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిల్డర్ బాబి, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షులు సబ్బిళ్ళ మహిళా సెక్రటరీ షేక్ జయలలిత, విజయ దుర్గా రెడ్డి, సీతానగరం మండల అధ్యక్షులు పీర్ల వెంకటేశ్వర్లు, రాజానగరం మండల అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్, పిసిసి సభ్యులు కిషోర్ జైన్, ఎస్సీ సెల్ జాల నట్రాజ్, బత్తిన చంద్రరావు, దొంతుమల్ల రామ్ కుమార్, దెయ్యాల రాజు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# హామీలను గల్లా పట్టుకుని సాధించుకు రావటానికి ఆంధ్రప్రదేశ్ నుండి దమ్మున్న నేతలను ఎన్నుకుందాం

**జిల్లాల పేరు మార్పుల్లో ఎన్ టి ఆర్ కు అన్యాయం . వై ఎస్ ఆర్, కు న్యాయం వెనుక ఆంతర్యం ఏమిటి ! రాజమహేంద్రవరంబీ అఖండ భూమిబీ ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం మన పాలకులు సాధించినది ఏమైనా వుందా ! 13 జిల్లాలను 26 జిల్లాలు గా విభజించటమేనా ! అభివృద్దే లేని రాష్ట్రంలో జిల్లాల విభజన ఎవరి కోసం. ఎందు కోసం.. అవినీతి పాలకులతో అమాయక ఆంధ్రులు విల విల**



**ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నేటి పాలకులతో ఆంధ్రప్రదేశ్ కు రాజధాని సాధ్యమేనా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు . ఆంధ్రప్రదేశ్ లో గల నేటి పాలకులు హక్కుగా సాధించుకోవాల్సిన వాటి కోసం పట్టు పట్టకుండా దేహి అంటు అప్పుల కోసం వెంపర్లాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేట్ మీడియా కబోదిగా మిగిలింది . పాలన లేదు. మోదీ సర్కార్ ను ప్రశ్నించే దమ్ము లేదు . నా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఏమిటి అనే ఆలోచన లేదు . వేదనకు గురవుతున్న ప్రజల కోసం పాలకులకు భాద్యత లేదు . నేటి ప్రధాన వ్యాపార రాజకీయ పార్టీలను బొందపెట్టి కొత్త తరం నేతలు చట్ట సభల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం వుంది . విభజన అనంతరం ఏ ఒక్క అభివృద్ధికి నోచుకోని విభజిత ఆంధ్రప్రదేశ్ కు జిల్లాల విభజన ఇప్పుడు ఎవరి కోసం . ఎందు కోసం . ఆంధ్ర రాష్ట్రంలో ఉపాధి లేదు . ఉద్యోగ అవకాశాలు లేవు . ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిస్థితి లను, హీన స్థితి గతులను అంచనాలు వేస్తున్న మేధావుల కుటుంబాల నుండి సంబంధాలు అందుకోవటానికి సైతం ససే మీరా అంటున్నారు . ఆంధ్రప్రదేశ్ లో మెరుగైన విద్య లేదు. వైద్యం లేదు. కనీస వసతులు , కనీస మౌలిక సదుపాయాలు అస్సలు లేవు . మన పాలకులు ఎందుకు ఉన్నట్టో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అర్థం కావటం లేదు . ఆంధ్రప్రదేశ్ నుండి చట్ట సభల్లో ప్రాతినిత్యం వహిస్తున్న నేతలు చప్పట్లు కొట్టడానికి , వెకిలి నవ్వులు నవ్వుకోవటానికి మాత్రమే రాజకీయ హోదాలను అభవిస్తున్నారు . నేతలు ప్రాతినిత్యం వహిస్తున్న నియోజకవర్గాల సమస్యలపై ఏ ఒక్క నేత అయినా చర్చించిన , ప్రశ్నించిన దాఖలాలు నేటికి ఉన్నాయా ! యావత్ ఆంధ్రప్రదేశ్ లో గల నేతలు ప్రోటోకాల్ ముసుగులో భద్రత నీడలో బ్రతకటం తప్ప ప్రజలు మనస్సు గెలిచే దమ్ము ఏ ఒక్క నేతకు లేదనేది పచ్చి నిజం కాదా ! ఆడబిడ్డలకు , పసి పిల్లలకు, వృద్దులకు రక్షణ కల్పించ లేని లంగా పాలకులు నేడు డచ్చా ఉపన్యాసాలతో వారి రాజకీయ ఉనికిని కాపాడుకుంటున్నారు . అభివృద్ధి ని , భద్రతను సాధించి చూపిస్తాం . అందుకు మాకు దమ్ముంది . ప్రస్తుత పాలకులకు దమ్ముంటే స్వచ్చందంగా వైదోలిగి పాలనను మాకు అప్పగించి చూడంటి కోల్పోయిన అభివృద్ధిని , భద్రతాను, భవిష్యత్ ను సాధించి ప్రజల దరికి చేరుస్తాం . అందుకు మీరు సిద్ధమా ! మేము సిద్ధం అని ఆయన భహిరంగ సవాల్ చేసారు. నేటి అవినీతి పాలకులతో ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్ ఉంటుందా ! అనే ఆశ రోజు రోజు కు సన్నగిల్లి పోతుందని , నిత్యం ఉద్యమాలు , ఆకలి జీవితాలతోనే రోజులు గడిచి పోతున్నాయి . కార్పొరేట్ మీడియా అకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది . పట్ట పగలు సైతం కారు మబ్బులు కమ్మిస్తూ నిజాలను భూ స్థాపితం చేస్తున్నారు . అవినీతి ఊబిలో కూరుకుపోయిన మన ఆంధ్ర రాష్ట్ర పాలకులు నాబి వున్న మూగవాని వలే, కర్నబేరి వున్నా చెవిటి వాని వలే , దేహం వున్నా సజీవ దేహం వలే, మెదడు వున్నా మానసిక వికలాంగునివలె , అవయవాలు వుండి అంగ వైకల్యుని వలే మొత్తంగా సజీవ శవం వలే జీవించటానికి అలవాటుగా బ్రతికేస్తున్నారు . ఒకప్పుడు నేతలకు , పాలకులకు ఆత్మభిమానం, సిగ్గు, శరం ఉండేది . వారి అసమర్థతకు కుటుంబ సభ్యులకు సైతం మొఖం చూపించటానికి ఇబ్బంది పడేవారు . ఇప్పటి నేతలు ఎన్ని అబద్దాలు ఆడితే అంత గొప్ప నేతగా కార్పొరేట్ కిరాయి మీడియా కితాబులతో కిరాయి కీర్తనలతో మమా అనుకుంటు సంతృప్తి పడుతున్నారు . నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసం చేస్తున్నారు . సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు . బిడ్డల భవిష్యత్ కు శాపగ్రస్తులు అపకీర్తిని మూటగట్టు కుంటున్నాము అనే సోయ లేకుండా పూల మాలలు దరిస్తు ఊరేగటం మన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పాలకులకే చెల్లిందని , నేటి అవినీతి పాలకుల స్వార్ధనికి రాష్ట్రం విల విల లాడుతుందని, అందు కోసమే ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి ని సాధించాటానికి అన్ని వర్గాల ప్రజలు మరో ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన కోరారు. జిల్లాల విభజనలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు కు అన్యాయం జరిగింది . మరో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖరరెడ్డి కి న్యాయం జరిగింది . యాదృచ్చిక నిర్ణయమా ! రాజకీయ వ్యూహమా ! వైఎస్ఆర్ పుట్టిన గ్రామం జిల్లాకు వై ఎస్ ఆర్ కడప జిల్లా గాను , ఎన్టిఆర్ పుట్టిన గ్రామం జిల్లా కు కృష్ణా మచిలీపట్నం జిల్లాగా నామకరణం చేయటంలో మర్మం ఏమిటి . మరోసారి కొత్త జిల్లాలుగా విభజించాలనుకుంటున్న ప్రక్రియలో రాజకీయ కుట్ర కోణం దాగి వుందని , రాజకీయ కుట్రలో భాగంగా కొన్ని జిల్లాల విస్తీర్ణన్ని , జన బలాన్ని తగ్గించి చిన్న, చిన్న జిల్లాలుగా కుదించిన వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పగలరా ! కొన్ని జిల్లాల్లో విస్తీర్ణన్ని , జనాభాను తగ్గించి కొత్త జిల్లాలో చేర్చటంపై అనేక అనుమానాలు వున్నాయి . భవిష్యత్ లో ఇచ్చాపురం ,, శ్రీకాకుళం, మన్యం పార్వతిపురం , అల్లూరి సీతారామరాజు అరకు , అమరావతి, గుంటూరు, బాపట్ల , మార్కాపురం, ఒంగోలు , పొట్టి శ్రీరాములు నెల్లూరు , గూడూరు, శ్రీ బాలాజీ తిరుపతి, మదనపల్లి, సత్యసాయి హిందూపురం, కర్నూల్, నంద్యాల, ఆధోని, అన్నమయ్య రాజంపేట జిల్లా లను కొత్త జిల్లాలుగా ప్రకటించాలనుకుంటున్న ప్రభుత్వ ఆలోచనల్లో భవిష్యత్ రాజకీయ సొంత అవసరాలు దాగి వున్నాయి . విజయవాడ నడిబొడ్డున బారి స్థాయిలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి ఆ మహా నేత పేరును కోనసీమ ప్రాంతానికి పెట్టారు . అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం వున్న విజయవాడ కు ఎన్ టి ఆర్ పేరు పెట్టారు . ప్రభుత్వం ఆలోచనలు గమనిస్తుంటే దీర్ఘకాలికంగా ప్రాంతాల మధ్య విబేధాలు వుంటూనే ఉండాలి అనుకుంటున్నట్టు వుంది . 13 జిల్లాలు గా వున్న ఆంధ్రప్రదేశ్ ను 26 జిల్లాలుగా మార్చి ఏమి సాధించారో ఎవరికి అర్ధం కావటం లేదు. తిరిగి 32 జిల్లాలుగా ప్రకటించాలి అనుకుంటున్న ప్రభుత్వ ఆలోచన తుగ్లక్ ఆలోచనలను దాటి పోతున్నాయి . విభజిత ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం ఇచ్చాపురం నుండి అనంతపురం సరిహద్దు వరకు మొత్తంగా 2 ,178 కిలోమీటర్లు మించి ఉండదని , జిల్లాలను, రాష్ట్రాన్ని విభజించ కూడదనే కనీస జ్ఞానం పాలకుల్లో లేకపోవటం బాదాకరం . భవిష్యత్ లో కొత్త పాలకులు వస్తే నేడు ప్రకటించిన తుగ్లక్ విభజన జిల్లాలను మార్చటం ఖాయం కాదా ! ఆంధ్రప్రదేశ్ కు అశాస్త్రీయ విభజన జరిగి ఇప్పటికి 12 కావొస్తున్నా అద్భుతమైన శాశ్వత రాజధాని నిర్మాణమే జరగలేదని , రాజధాని నిర్మాణ స్వప్నం నేటి పాలకులతో సాధ్యమవుతుందా ! అని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గుర్తు చేసారు .

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు ..**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , వాడపల్లి జ్యోతిష్ , ఆకుల మణికాంత్ , చల్లా సాంబశివరావు, చల్లా వంశీ , సుంకర వెంకట భాస్కర రంగారావు అలజంగి రాజు , మాసా అప్పాయమ్మ , పసుపులేటి వీర్రాజు, పైడిమళ్ళ ఏసోబు, కాకర ప్రసాద్ , అనిశెట్టి నిర్మలా రూత్, పసుపులేటి సుశీల, మాసా కుశలయ్య , తదితరులు పాల్గొనియున్నారు

## ఫొటోగ్రఫీ మాటలకు అందని దృశ్యరూపం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లకు జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్‌తేజ శుభాకాంక్షలు



**చిలకలూరిపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఫోటోగ్రఫీ అనేది మాటలకు అందని బలమైన భాషఅని, ఇది సరిహద్దులు దాటి మనసులను తాకగలిగే శక్తి కలిగిన విశ్వమాధ్యమంమని, జీవితంలోని అందాలను, బాధలను, సత్యాలను మన ముందుకు తీసుకువచ్చే ఫోటోగ్రాఫర్ల కృషి అభినందనీయమని జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు మండలనేని చరణ్‌తేజ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లకు చరణ్‌తేజ శుభాకాంక్షలు తెలిపారు.మనిషి మూడో కన్ను కెమెరా అని రెండు కళ్లు చూడలేని దృశ్యాలను కెమెరా కన్ను చూస్తుందన్నారు. ప్రకృతి అందాలు మాత్రమే కాదు సామాన్యుల జీవితాలు, అణగారిన వర్గాల పోరాటాలు, భిన్నమైన సాంస్కృతిక అంశాలను ఫొటో గ్రాఫర్లు దృశ్యభాషగా చిత్రీకరిస్తున్నారని చెప్పారు. ఒక ఫోటో అనేది కేవలం ఒక క్షణాన్ని మాత్రమే కాకుండా, సమాజపు భావోద్వేగాలను, సంస్కృతిని, చరిత్రను శాశ్వతంగా నిలిపే అద్భుత సాధనం అని ఆయన పేర్కొన్నారు. ప్రతి చిత్రంలో ఒక కథ, ఒక అనుభూతి, ఒక స్ఫూర్తి దాగి ఉంటుందన్నారు. ఈసందర్భంగా తమ మా బంధువులైన సీనియర్ ఫోటో గ్రాఫర్ దాసరి నరసింహారావు(వంశీ కృష్ణ స్టూడియో) ని గుర్తు చేసుకున్నారు. ఆయన లేకపోయినా ఆయన తీసిన ఫోటోలు చిరస్థాయిగా గుర్తుండిపోయాయని, అలాగే తమ కుటుంబ సభ్యులు దాసరి నరసింహారావు నుంచి తోట మల్లికార్జునరావు వరకు ఈ రంగంలో అభివృద్ధి సాధించారని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రోజున ఫోటోగ్రఫీ కళకు సేవలందిస్తున్న ప్రతి ఫోటో %ద% వీడియో గ్రాఫర్స్ కీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, “భవిష్యత్ తరాల కోసం మరిన్ని అద్భుత క్షణాలను దృశ్యరూపంలో నిలిపి ఉంచాలని, వారి కెమెరా ఎప్పటికీ వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు మండలనేని చరణ్‌తేజ పేర్కొన్నారు.

## శ్రీశైలంనంద్యాల జిల్లా కలెక్టర్ మంత్రి గుమ్మడి సంధ్య రాణిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**శ్రీశైలం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలోనంద్యాల జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖలు మరియు గిరిజన సంక్షేమ శాఖ కమిటీలు చేపట్టిన కార్యక్రమాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారులి. జిల్లాలో 6 ఐ సి డి ఎస్ సి ప్రాజెక్టుల పరిధిలో 1663, అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుండగా, వీటిలో 1620 ప్రధాన, 43 మినీ అంగన్వాడీలు ఉన్నాయి. 2 వర్కర్లు, 2 మినీ వర్కర్లు, 40 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని తక్షణమే భర్తీ చేయాలన్నారు. బాలసంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా గుడ్లు, పాలు, మల్టిగ్రేన్ పిండి తదితర పోషకాహారం అందిస్తున్నారు. పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధిదారులు ఉపయోగం పొందారు. గత ఆరో నెలల్లో పిల్లల్లో పోషక లోపాలు తగ్గాయని మంత్రి తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడీల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. (పోషణ వటికాలు, వాటర్ ఫిల్టర్లు, ఎల్ ఈ డిస్ప్లేలు). 2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా ఈ



ఏడాది 157 మంది పిల్లలు రక్షించబడ్డారు, బాల్య వివాహాలు పి ఓ పి సి ఓ బాల కార్మికత కేసుల్లో చర్యలు తీసుకున్నామని వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నారు. త్వరలో స్వంత భవన నిర్మాణం ప్రారంభమవుతుంది. మహిళలు, పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఆధునిక వసతులతో అంగన్వాడీలను అభివృద్ధి




చేస్తున్నాం. మహిళల రక్షణకు, మర్యాదకు కట్టుబడి పని చేస్తున్నాంమంత్రి గుమ్మిడి సంధ్యారాణి. మంగళవారం శ్రీశైలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి పుష్పగుచ్చం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికినజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మంత్రికి పూర్తి వివరాలు తెలిపిన జిల్లా కలెక్టర్

## పెన్షన్ల అర్హులకు మరొక అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం:మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు



**చిలకలూరిపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ల వెరిఫికేషన్‌ను చేపట్టింది. చిలకలూరిపేట పురపాలక సంఘంలో 255 మంది లబ్ధిదారులు అనర్హులుగా తేలారు. అయితే, ప్రభుత్వం వారికి మరో అవకాశం కల్పించింది. నిజంగా అంగవైకల్యం ఉన్నవారు అప్పీల్ చేసుకోవచ్చు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మాట్లాడుతూ, “అప్పీల్ చేసుకున్న వారి దరఖాస్తులను పీడీడీఆర్డీఏకు పంపిస్తాము. అక్కడ నుండి డీఎంహెచ్ఓ కి పంపిస్తారు. అనంతరం నోటీసు జారీ చేసి, డాక్టర్ల బృందంతో మరోసారి వెరిఫికేషన్ చేయిస్తారు. 40 శాతం కంటే తక్కువ అంగవైకల్యం ఉంటే అనర్హులుగా, 40 శాతం కంటే ఎక్కువ ఉంటే మళ్లీ పెన్షన్ పునరుద్ధరిస్తారు” అని తెలియజేశారు.అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పి. శ్రీహరి బాబు కోరారు.

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు




**యర్రగొండపాలెం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండల వ్యవసాయ అధికారి కే నీరజ ఎర్రగొండపాలెం పట్టణంలోనీ భవాని ట్రడర్స్,వెంకట రమణ ట్రడర్స్,వెంకట లక్ష్మి ట్రేడర్స్ అనే ఎరువుల దుకాణంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు పుస్తకాలను సరిచూశారు. ఎరువుల భౌతిక నిల్వలు మరియు ఈ పాస్ నిల్వలు పోల్చి చూసారు.ఓ ఫోరమ్ లేని మరియు రికార్డులు సరిగా లేని 18.75 మెట్రిక్ టన్నుల ఎరువులు ధర 4,84,900 రూపాయల విలువ కలిగిన ఎరువులను అమ్మకాలను తాత్కాలికముగా నిలిపివేశారు. ప్రతి డీలరు రైతుకు నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలోనే ఎరువుల అమ్మకాలు జరపాలి అని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించే డీలర్లపై చట్టపరమైన మరియు శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

## కొయ్యూరులో ఉమెన్ సేఫ్టీ పై అవగాహన క మంప ఎస్ఐ శంకరరావు



**కొయ్యురు అల్లూరి జిల్లా ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులకు ఉమెన్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించామని మంప ఎస్ ఐ శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శంకరరావు మాట్లాడుతూ మహిళా భద్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్ గురించి స్పష్టమైన వివరణ అవగాహన కల్పించారు.చిన్న వయసులో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా గుర్తించాలి, ఎవరికీ చెప్పాలి అన్న అంశాలపై సూచనలు అందించారు.అలాగే ఈవ్ టీజింగ్ వంటి సామాజిక సమస్యలపై అవగాహన కల్పించి, అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వ్యవహరించడమే కాకుండా, చట్టపరమైన రక్షణ చర్యలు కూడా తీసుకోవచ్చని వివరించారు.బాల్య వివాహాలు ఎంతటి ప్రమాదకరమో విద్యార్థినులకు తెలియజేశారు. బాల్య వివాహాలు అమ్మాయిల భవిష్యత్తు, ఆరోగ్యం, చదువు పై తీవ్రమైన ప్రభావం చూపుతాయని, ఇలాంటి పెళ్లిళ్లను అడ్డుకోవడానికి సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఇదే కార్యక్రమం లో శక్తి యాప్ గురించి ప్రత్యేకంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఉపయోగించుకోగల ఈ యాప్ ద్వారా పోలీసులు వెంటనే సహాయం అందించగలరని, ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగారు. అవగాహన కలిగిన విద్యార్థినులు భవిష్యత్తులో మరింత సురక్షిత సమాజ నిర్మాణానికి దోహదపడతారని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## జీతాలు పంచాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి

ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడికి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం నాతవరం మండల విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు మంగళవారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గౌరవ గాదే శ్రీనివాసులు నాయుడికి వినతి పత్రం అందజేశారు సమగ్ర శిక్ష ఉద్యోగులు మైన మాకు గత ఏడు సంవత్సరముల నుండి జీతాలు పెరగలేదని జీతాలు పెంచడంతోపాటు మా సమస్యలు పరిష్కరించేలా మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లాలని వారు కోరారు ఈ కార్యక్రమములో జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ కన్వీనర్ సతీష్ మండల సమగ్ర శిక్ష సభ్యులు ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగిరావాలి



**రౌతులపూడి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని పల్లపు చామవరం గ్రామంలో పార్టీ నాయుకులు, అభిమానులు ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు.గ్రామానికి మంత్రిగా ఎమ్మెల్యేగా ఎంపీగా ముద్రగడ పద్మనాభం చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో బండారు ఏసుబాబు, గుండబోలు కొండబాబు, కామిరెడ్డి నాగేశ్వరరావు, మొగిలి కృష్ణమూర్తి, పోతుల రాజు అరిగెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం లో రంగ రంగా వైభోగంగాస్వర్ణరధోత్సవం









**శ్రీశైలం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం లోఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరజోత్సవం నిర్వహించబడింది. వర్ష సూచన కారణంగా ఆలయ ముందుభాగాన గంగాధర మండపం చుట్టూ ఈ రధోత్సవం జరిపించబడింది. ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేదువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈ స్వర్ణందోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. తరువాత రవోత్సవం జరిపించబడింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు. వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈనాటి ఉత్సవంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాను, అర్చకస్వాములు, వేదపండితులు, తదితర సిబ్బంది. పాల్గొన్నారు. అని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసులు తెలిపా రు

## ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డేను నిర్వహించిన చిలకలూరిపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్



**చిలకలూరిపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** పట్టణ ఆదర్శ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు వరల్డ్ ఫోటోగ్రఫీ డే ఘనంగా జరిగినది సభ్యులు మాట్లాడుతూ సభ్యులందరూ ఐక్యమత్యం గా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలియచెప్పారు ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సభ్యులు ఎస్ఆర్ శీను, అన్నం బుల్లి బాబు, సత్యం, అన్నం పోతురాజు, రాయల్ హరి, అలంకార నరేంద్ర, తిరుమల భాస్కర్, పూజిత డిజిటల్స్ శీను, భాను ఫ్రేమ్స్ అరుణ్ బాబి సుబ్బు మిక్సింగ్ గోపి యడ్లపాడు కోటి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలోబయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలోలోకకళ్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలులీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాధికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

అఖండ భూమి

బుధవారం 20-08-2025

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలి

పి ఆర్ టి యు టి ఎస్ నాయకుల పిలుపు....




**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహర్ దినాన్ని పాటిస్తూ, హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిఆర్టియు టీఎస్జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మహా ధర్నా కార్యక్రమం సందర్భంగా ముద్రించిన గోడ ప్రతులను విరామ సమయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పిఆర్టియు టిఎస్ రాష్ట్ర కమిటీ మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నా రెడ్డి దశమంత రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, ఉపాధ్యాయులు చామల శ్రీధర్, సత్యవతి, లక్ష్మణ్, రవీందర్, నాగేశ్వరరావు, సుకన్య, పారిజాత, శ్వేత, బిందు, గంగమ్మ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు....

## ఇచ్చిన మాటను నీకున్న ప్రభుత్వ విప్



**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం తన పర్యటనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు పరిధిలోగల బహదూర్పేటలో వినాయక మండపం, మహిళలు బతుకమ్మ ఆడుకునే ప్రదేశం పూర్తిగా నీటితో నిలిచి, బురదమయం అయిన విషయాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన ఆయన ఆ ప్రాంతంలో సిసి పోయించి, ఇబ్బందులను తొలగిస్తానని ఇచ్చిన హామీ మేరకు మంగళవారం నాడు ఆ ప్రాంతంలో యంత్రాల ద్వారా పనులను చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు..

## రాష్ట్రానికి రావలసిన యూరియా కోసం పోరాటం

ఎంపీ చామల వెల్లడి....







**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూనియన్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెల్లిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి రావలసిన ఏరియా కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తానని చెప్పారు. రైతాంగానికి సరిపడా యూరియాను బిజెపి ప్రభుత్వం అందించకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు....

## రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ లకి సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఆర్ కె డిగ్రీ కాలేజీ వేదికగా రోటరీ క్లబ్ అఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఫోటో గ్రాఫర్ లని సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ ప్రత్యేక అతిథిగా వచ్చారు వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది అద్భుతమైన కళ అని ఫోటోగ్రాఫర్ లు కళాకారులకు ఏమి తక్కువ కాదు మన స్మృతులని స్మరించుకోడానికి ఫోటోగ్రఫీ ఒక్కటే ఆధారం అని అలాంటి కళాకారులు సమాజం లో ముఖ్య పాత్ర పోషిస్తారు అని అలాగే ఫోటోగ్రాఫర్ లు సమాజంలో నిత్యనూతనంగా అభివృద్ధి సాధిస్తున్నారు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్, గెస్ట్ అఫ్ హానర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ బాలరాజు, స్టేట్ సభ్యులు నవీన్, జిల్లా అధ్యక్షులు అసం శ్రీనివాస్ పెద్ద ఎత్తున ఫోటోగ్రాఫర్ లు పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాధుల నివారణకై గ్రహమాలలో హెల్త్ క్యాంపులను నిర్వహించాలి

సిపిఎం మండల కార్యదర్శి బిక్షం డిమాండ్...



**ఆత్మకూర్ యం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రమాదం ఉందని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వైద్య సిబ్బంది ద్వారా అన్ని రకాల మందులను అందుబాటులోకి తెచ్చి, సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక గ్రామాలలో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా లాంటి సీజనల్ వ్యాధుల ద్వారా వివిధ తరగతి ప్రజలు ప్రైవేట్ వైద్యం పొందలేక, ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన వైద్యం పొందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాలలో పారిశుధ్యన్నే పర్యవేక్షించి, నీటి ట్యాంకర్ ను శుభ్రం చేసి, దోమల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది ద్వారా మందులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య బృందం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి, మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్రిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, శ్రీ రామోజీ మల్లాచారి, శ్రీను, వెంకట్ రెడ్డి, మారుపాక యాదయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి




**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన దూడల కుమార్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం నాడు కుమార్ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం గుండాల మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన బొంగు రాములు మరణించిన విషయం తెలుసుకున్న ఆమె హుటాహుటిన రాములు నివాసానికి వెళ్లి ఆయన పార్థులదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రచ్చ రామనర్సయ్య, మాజీ ఉప్పసర్పంచ్ కంతి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మహేందర్, నాయకులు మొరిగాడి అశోక్, సందెపల్లి రామనర్సయ్య, దూడల శ్రీను, శనిగరం రవి, ఎండీ బాబు, నిరటి రామనర్సయ్య, దూడల విరస్వామి, దుడల శ్రీను, కంతి శ్రీను, పుట్టల రమేష్, ఆడెపు కరుణాకర్, పుట్టల సాయి, ఆడెపు వంశీ, చిలుకు ప్రశాంత్, చంద్రశేఖర్, కళ్లెం తిరుమలేష్, పుట్టల శేఖర్, కళ్లెం రవి, జెరిపోతుల పవన్, తదితరులు పాల్గొన్నారు.....

## భీంగల్ పట్టణ కేంద్రంలో పోలీస్ శాఖ గణేష్ ఉత్సవాలు సందర్భంగా శాంతియుత చర్చలకు పిలిపించిన పోలీస్ శాఖ





**భీంగల్ ప్రతినిధి ముఖద్ బాల్కొండ నియోజకవర్గం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు శాంతి చర్చలకు పిలిపించిన భీంగల్ పోలీస్ శాఖ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల భీంగల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 27న వినాయక చవితి సందర్భంగా భీంగల్ పట్టణంలోని ఎస్సై కే సందీప్, సీఐ పొన్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో మెరీడియన్ ఫంక్షన్ హాల్ లో పట్టణంతో పాటు అన్ని గ్రామాల గణేష్ మండపాల ఆర్గనైజర్స్ సుమారు 300 మంది తో సమావేశం పెట్టడం జరిగిందని ఎస్ఐ సందీప్ తెలిపారు. ఈ మీటింగ్ లో చేయవలసినవి మరియు చేయకూడనివి (%ణశీవం ఏ ణశీఅ%'%ం%) వాళ్లకు సూచన చేయడం జరిగింది. అలాగే ఈ మీటింగ్ లో భీంగల్ ఎమ్మార్వో మొహమ్మద్ షబ్బీర్, ఎలక్షన్ డిటి అశ్విన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ సత్య ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మేనేజర్ మున్సిపల్ అధికారులు,ఎలక్ట్రిసిటీ అధికారులు సిబ్బంది పట్టణంతో పాటు మండలంలోని సుమారు 350 నుండి 400 విగ్రహాలు పెట్టడం జరుగుతుంది.కావున విగ్రహాలు కూడా ఆన్లైన్ చేయాలి అని సూచించారు.పోలీసు శాఖ సూచనల మేరకు వినాయకుని పెట్టుకునే క్రమంలో తప్పకుండా నిర్వాహకులు ఆన్లైన్ చేసుకోవాలి అని వినాయక విగ్రహ నిర్వాహకులకు సూచించారు.ఈ మీటింగ్ లో విగ్రహాలు ఎక్కడ పెడతారో వాటి ఇన్చార్జి కు సంబంధించిన డీటెయిల్స్ ఇవ్వాలని అలాగే ఆ విగ్రహాల దగ్గర నైట్ ఎవరైనా ఇద్దరు పడుకోవాలని పవర్ (కరెంట్ )కు సంబంధించింది. ఎలక్ట్రిసిటీ ఏఈ ద్వారా పర్మిషన్ తీసుకొని కరెంటు పెట్టుకోవాలని పవర్ కనెక్షన్ పెట్టేటప్పుడు జాగ్రత్త పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో డీజే పెట్టుకోకూడదని క్రాకర్స్ అటువంటివి వినాయక మండపాల దగ్గర గాని వినాయక నిమజ్జనం జరిగేటప్పుడు గానీ పేల్చరాదని వినాయక మండపం దగ్గర మినిమం ఒక సీసీటీవీ పెట్టుకోవాలని వినాయక మండపాల దగ్గర ఏదైనా అనుకోకుండా ఫైర్ యాక్సిడెంట్ అయితే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఒక బకెట్లో ఇసుక మరియు ఒక బకెట్లో వాటర్ పెట్టుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా రాత్రి 10 దాటిన తర్వాత ఎటువంటి సౌండ్ బాక్స్ లు పెట్టుకొని పాటలు గానీ పెట్టుకోకూడదు వినాయకుని తీసుకొచ్చే క్రమంలో గాని నిమజ్జనం సమయంలో పోయే మార్గంలో గాని ఆ వైర్లు ఎత్తు కిందికి ఉండడం వలన ఆ వైరును పైకి అనే క్రమంలో ఎప్పుడు కూడా ఐరన్ పైపులు వాడరాదని పీవీకి పైపులు వాడాలని వినాయక మండపం రోడ్డుపైన కాకుండా ఏదైనా ఫ్లాట్లో గాని ఏదైనా ఓపెన్ ప్లేస్ లో గాని పెట్టుకోవాలి. ఆ వినాయక మండపం వాహనదారులకు అంతరాయం కలవకుండా ఉండాలి ఆ సౌండ్ బాక్స్ లో భక్తి గీతాలు మాత్రమే పెట్టుకోవాలని. మండపంలో విగ్రహం కింది భాగంలో ఎటువంటి వస్తువులు గాని పెట్టుకోవద్దని వినాయక నిమజ్జనం సమయంలో ఎవరు కూడా మందు, మిగతా మత్తుకు సంబందీ%శీ%చినవి త్రాగకూడదని భక్తి శ్రద్ధలతో నిమర్జనం చేయాలని ఊరేగింపు సమయంలో వినాయక విగ్రహంతో పాటు ఎక్కువ మంది ఉండేటట్టు చూసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, సర్వ సమాజ్ కమిటీ,వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల రాజకీయ ప్రజా ప్రతినిధులు, వినాయక మండపాల నిర్వాహకులు యవజన కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో అక్రమంగా ఇండ్లను కబ్జాకు గురిచేసిన వారిపై సీఎంకు ఫిర్యాదు.. రేవంతన్న యువసేన



**హైదరాబాద్ ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నేడు గచ్చిబౌలికి రిజిస్టార్ కార్యాలయం ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి 106 డివిజన్ లోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను, ఇతర రాజకీయ నాయకులు. గల్లీ లీడర్లు. 2014 నుండి అవినీతికి రాజువ్ గృహకల్పను నిలయంగా మార్చి ఓట్ల కోసం ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికి ఆడిన నాటకం ప్రజలందరికీ తెలుసని ఓట్లేస్తే మీరు డబల్ ఇండ్లు కట్టుకోవచ్చని అనుమతులు ఇచ్చిన సదరు వ్యక్తులపై రేవంతన్న యువసేన దళం బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం, ఇక్కడి స్థలాలు అక్కడే కబ్జాలకు గురి చేయడంతో అక్కడ నివసించే ప్రజలకు పార్కింగ్ స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్న ఎమ్మెల్యే.కార్పొరేటర్ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు 10 సంవత్సరాల నుండి వస్తున్న నేటి వరకు పట్టించుకోని పరిష్కారం చేయలేదని తెలుస్తోంది, ఒకరు అవినీతికి పాల్పడుతుంటే మరొకరు నేనుండగలను నీకు మద్దతుగా నువ్వు చెయ్యి అని సపోర్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ముక్కు మీద వేలు ఏసుకుంటున్నారు, సమాజంలో ఇలాంటి చీడ పురుగులను ఏరి వేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సరియైన సమాధానం చెప్పి చర్యలు తీసుకుంటారని రేవంతన్న యువసేన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది, ఇందులో కాంగ్రెస్, టిఆర్ఎస్, చోటా మోటా లీడర్లు అపార్ట్మెంట్లలో ఉన్న కొంతమంది ఖాళీ స్థలాలను ఆక్రమించుకొని అద్దెలకు ఇచ్చుకుంటున్న వైనం ప్రజలందరికీ తెలిసిందేనని, ఏమిటని ప్రశ్నిస్తే నా ఇష్టం ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని సమాధానాలు చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు, ఈ విషయమై ఊరికే వదలకుండా హైకోర్టు దృష్టికి తీసుకువచ్చి కేసులు నమోదు చేసి జమ చేసినది మొత్తం ఖర్చులకే సరిపోయేలా చట్టం చర్యలు తీసుకుంటుందని రేవంతన్న యువసేన స్పష్టంగా తెలిపింది, నిజమైన నాయకులైతే రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరికి వచ్చి సమాధానం చెప్పాలని లేని పక్షంలో ఇంట్లో పడుకోవాలని యువసేన ఆరోపించింది,

## నానో యూరియా వినియోగంతో అధిక ప్రయోజనాలు పొందవచ్చు

మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ వెల్లడి....




**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నానో యూరియా వినియోగంతో రైతులు అధిక ప్రయోజనాలు పొందవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో రైతులకు నానో యూనియన్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర లీటర్ నానో యూరియా, బస్తా యూరియాతో సమానం అని చెప్పారు. నానో జూరియా వినియోగించిన పంటలు అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నానో యూరియా వినియోగం వలన తక్కువ వృధా అవుతూ అధిక ప్రయోజనాలు పొందుతారని అన్నారు. ద్రవ రూపంలో ఉండే నానో ఏరియాలోను ఏరియాతో సమానమైన నత్రజని ఉంటుందని చెప్పారు. నానో యూరియా రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు హార్దిక భారాన్ని తగ్గిస్తుందని వివరించారు. లీటర్ నీటిలో నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియాను కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. డ్రోన్ ద్వారా వినియోగిస్తే పది లీటర్ల సామర్థ్యం ఉంటే 20050 మిల్లీలీటర్లను, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 మిల్లీలీటర్లు సరిపోతుందని తెలిపారు. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డిఏపి ని వాడాలని సూచించారు. ప్రతి కంది లాంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడిన అనంతరం నానో యూరియా పిచికారి చేసుకోవాలని అన్నారు. నానో యూరియా చిన్న డబ్బాలో ఉంటుంది కాబట్టి ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చని చెప్పారు. యూరియా బస్తా రేటు 266.5 0 ఉంటే, అర లీటర్ నానో యూరియా 225 రూపాయలకు లభిస్తుందని, ఇది ఒక ఎకరంకు సరిపోతుందని తెలిపారు. నానో యూరియా వాడకం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40% వరకు తగ్గించవచ్చని వ్యవసాయ నిపుణులు చెప్పారని అన్నారు. నానో యూరియా కాలుష్యాన్ని తగ్గించి, అధిక దిగువలను పెంచుతుందని చెప్పారు. 45 కిలోల యూరియా బస్తుకు 500 మిల్లీమీటర్ల నానో యూరియా సమానం అని తెలిపారు. రెండింటి తేడా కూడా దాదాపు సమానంగా ఉంటుందని అన్నారు. హాలో పంట మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుందని మిగిలిన యూరియా నేల నీటిలో కలిపి కాలుష్యాన్ని పెంచుతుందని వివరించారు. అదే నానో ఏరియాను పిచికారి చేయడం వలన నేరుగా మొక్కలకు నత్రజని చేరుతుందని అన్నారు. నానో యూరియా కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా ఎనిమిది శాతం వరకు దిగుబడి పెంచుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తల అధ్యయనంలో తెలిసిందని తెలిపారు. అన్ని రకాల పంటలకు నానో ఏరియా వాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచిక విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నానో యూరియా వాడకంలో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుందని అన్నారు. తక్కువ ఖర్చుతో రైతులు ఎక్కువ ప్రయోజనం పొందుతారని చెప్పారు. నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తాయని తెలిపారు. రైతులు నానో యూరియా వినియోగంపై అవగాహన పెంచుకొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, రైతులు రమేష్, మల్లేష్, మాధవరెడ్డి, బాల్ నర్సయ్య, పాపయ్య, అంజయ్య, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## దేవుని పేరు పై లక్కీ డ్రా బిజినెస్




**భీంగల్ ప్రతినిధి ముఖిద్ బాల్కొండ నియోజకవర్గం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో కొందరు యూత్ సభ్యులు గణపతి ఉత్సవాల మాటున లక్కీ డ్రా బిజినెస్ నడుపుతూ లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు చిన్న చిన్న గా మొదలైన లక్కీ డ్రా స్కీమ్ ఇప్పుడు లక్కీ డ్రా లో ట్రాక్టర్ వరకు వెళ్లింది అంటే దేవుని పేరు మీద ఎన్ని డబ్బులు వెనుక వేస్తున్నారో అర్థం అవుతుంది అమాయక ప్రజలకు మోసం చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమ సంపాదనకి అలవాటు పడిన కొందరు వ్యక్తులు దేవుడు పేరు వాడుకొని మోసాలు చేస్తున్నారని ప్రజలు ఆందోళన పడుతున్నారు దేవుని వద్ద పెట్టిన లడ్డు నీ లక్కీ డ్రా లేద వేలం లో దక్కించుకుంటే పుణ్యం వస్తుంది అని భక్తుల నమ్మకం కానీ ఇలా లక్కీ డ్రా పేరుతో వస్తువులు ఇస్తూ సొమ్ము చేసుకోవడం తప్పు అని ఇలాంటి దేవుని పేరు మీద లక్కీ డ్రా లను ఆపాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు ట్రాక్టర్, కార్ ,బైక్ గోల్డ్ కి ఆశ పడి మోసపోవద్దు అని సూచిస్తున్నారు.ఇలాంటి స్కీమ్ ల పై పోలీసు శాఖ అదికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అమాయక ప్రజలకు హరి చేతిలో స్వర్గం చూపిస్తున్న ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే అమాయక ప్రజలు భారీ నష్టపోతారని పలువురు అభయ్ పడుతున్నారు ప్రభుత్వం లేక పోలీసు శాఖ అనుమతి లేనిది దేవుడు పేరు చెప్పుకొని ఇలాంటి స్కీములు పెట్టడం చట్ట విరుద్ధమని పలువురు మేధావులు పోలీస్ శాఖ పైన సవాల్ చేస్తున్నారు కొందరు వ్యక్తులు దీనికి ఆసరాగా చేసుకుని మన దుకాణం నడపత్రిక ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలకు పెద్ద ఆశ చూపించి డబ్బులు లాక్కోవడం అలవాటుగా మారిందని కొందరు ఆ భయపడుతున్నారు ఇటువంటి ఈ స్కీములపై పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే

## కాలగర్భంలో కలిసిపోతున్న చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమే

ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుజావుద్దీన్....



**భువనగిరి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** కాలగర్భంలో కలిసిపోతున్న చరిత్రను నేటికీ సజీవంగా ఉంచేది ఫోటో మాత్రమేనని మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రెంట్ జిల్లా అధ్యక్షులు సుజావుద్దీన్ అన్నారు. మంగళవారం నాడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనం నోటితో చెప్పలేని ఎన్నో భావాలను ఒక్క ఫోటో మాత్రమే చెబుతుందని అన్నారు. ఫోటో అనేది జీవిత సత్యాలను కళ్ళకు కట్టినట్లు చూపెడుతుందని చెప్పారు. ఒక్క ఫోటో ఎందరిలో చలనం తెస్తుందో చెప్పడం సాధ్యం కాదని తెలిపారు. కాలగర్భంలో కరిగిపోయే చెదరని మధుర స్మృతులకు ప్రతిబింబకాలు ఫోటోలు అని అన్నారు. ప్రతి ముఖ్యమైన సన్నివేశాన్ని కెమెరాలో బంధించి, జీవితకాలం వాటిని పదిలంగా దాచుకునేది ఫోటో మాత్రమేనని చెప్పారు. అలనాటి జ్ఞాపకాలని మళ్లీ మళ్లీ తనివి తీర వీక్షించుకునే అవకాశాన్ని, తీపి గుర్తులను ఇచ్చేది ఫోటో అని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు కృపా నగరం పనిందర్, యమల అప్పల రెడ్డి, వల్లంశెట్టి సతీష్, ఎండి అఫ్జల్, జోగు సతీష్ లను శాలువాలతో సన్మానించి, మెమెంటోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ షేక్ హమీత్ పాషా, గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియబాని, ఉపాధ్యక్షులు మత్యాస్, కోశాధికారి బైరపాక సిరిల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి షానూర్ బాబా, సహాయ కార్యదర్శి రషీద్, సభ్యులు పసివుద్దీన్, కల్బు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.....

## విద్యుత్ఘాతంలో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు వెంటనే పరిహారం ఇవ్వాలి..

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్..





**హైదరాబాద్ ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** రామంతపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి శోభాయాత్ర వేడుకలలో విద్యుత్ షాక్ తో ఆరుగురు మృతి చెందారని వారికి వెంటనే ప్రభుత్వం స్పందించి పరిహారం చెల్లించాలని బీసీఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు, పింజర్ల కృష్ణ యాదవ్, చిట్టబోయిన సురేష్ యాదవ్ మరణించారని హాస్పటల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నారు, విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారి వలన ఇంత మంది ప్రాణాలు పోయాయని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వానికి బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు,అఖిల భారత యాదవ మహాసభ, గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు మద్దతుగా బంధుమిత్రులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డుపై ఆందోళనకు దిగి రాస్తారోకో నిర్వహించారు. ప్రతి ఒక్క బాధిత కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం. కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాంతోపాటు విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఇలాంటి అవాంచనీయ సంఘటనలు జరగడం దురదృష్టకరమని చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణించిన వారికి న్యాయం జరగకపోతే వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతామని మద్దతు పలికారు

అఖండ భూమి

బుధవారం 20-08-2025

# అభివృద్ధికి ఆమడ దూరంలో జిల్లా కేంద్రం.....

ఇందిరమ్మ, హుస్నాబాద్ కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదు.....

సిపిఎం పట్టణ కార్యదర్శి కృష్ణ ఆరోపణ....

**భువనగిరి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధికి ఆమడ దూరంలో జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల అనేక కాలనీలు ఉన్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ అన్నారు. మంగళవారం నాడు ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ కాలనీ, ముస్తాబాద్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్ పాలనలో 2008 సంవత్సరంలో 75 గజాల నివాస స్థలాన్ని ఇచ్చి 18 సంవత్సరాలు గడుస్తున్నా కాలనీకి కనీస సౌకర్యాలు అయిన రోడ్లు, మురుగు పాల్గొన నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఆ ప్రాంతంలో నివసించడానికి ప్రజలు సుముకంగా లేరని అన్నారు. కనీసం గృహాలు నిర్మించుకోవడానికి మౌలిక వసతులు అయిన నీటి సౌకర్యం లేకపోవడంతో నిర్మాణదారులు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణదారులు పడుతున్న ఇబ్బందులను సంబంధిత శాఖల అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రతిరోజు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవడం ద్వారా ఒకటి, రెండు టైంలో చొప్పున నీటిని మున్సిపల్ అధికారులు అందిస్తున్నారని చెప్పారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కాలనీకి వెళ్లే దారి వెంబడి గల చెట్లు, రాళ్లను తొలగించి విష పురుగుల నుండి ప్రజలను భయభ్రాంతులకు గురికాకుండా రక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక పాలకులు, అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణాతీతం అని అన్నారు. తిమ్మాపురం లో గల డ్యామ్ కింద నివాసాలు కోల్పోయిన వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి,



ఇక్కడి వారికి రోడ్లు, విద్యుత్ దీపాలు, మురుగు కాలువల సౌకర్యం, నీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సొంత డబ్బులతో ఇల్లు నిర్మాణం చేసుకుంటూ, పట్టణానికి దూరంగా ఉన్న కాలానికి ప్రత్యేక నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వెంటనే అధికారులు స్పందించి, మౌలిక సదుపాయాలు కల్పించకుంటే పెద్ద



ఎత్తున ఆందోళన కార్యక్రమాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కల్లూరి నాగమణి, శాఖ కార్యదర్శి అప్పల రాములు, జక్కిని రాములు, గంగారం సుదర్శన్, పల్లెపాటి శంకరయ్య, జూపల్లి గంగమ్మ, అలివేలు, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ
# కూలడంతో తప్పిన పెను ప్రమాదం





**బూర్గంపాడు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పరిధిలోని సింగారం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూలిన విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి భత్తుల వెంకటేశ్వర్లు మంగళవారం నాడు పాఠశాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ కూలడం బాధాకరమని అన్నారు. విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పారు. పాఠశాల భవన పైకప్పు శిథిలావస్థకు చేరిందని తెలిపారు. గతంలో ఈ విషయమై అనేకసార్లు ఐటిడిఏ పీవో, ఐటిసి యాజమాన్యానికి, జిల్లా కలెక్టర్కు గ్రామస్థులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు అనేకసార్లు విన్నవించారని గుర్తు చేశారు. సోమవారం రాత్రి గోడలు కూడడం జరిగిందని అన్నారు. సమయంలో విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పాఠశాల నూతన భవన నిర్మాణాల కోసం నిధులను కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సింగారం గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం సరిగా లేదని అన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు, అంగన్వాడి సిబ్బంది సైతం పోలేని పరిస్థితి ఉందని చెప్పారు. వెంటనే రోడ్డు మార్గాన్ని సరిచేసి విద్యార్థులకు అనుకూలంగా పాఠశాల భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్స సత్యనారాయణ, ఈసం సురేష్, సర్ప రాజు, పోయం వీరస్వామి, సున్ను లక్ష్మయ్య, సర్ప రాజురత్నం, మడకం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు....

## లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలి

సిఐ వెంకటేశ్వర్లు....



**రామన్నపేట ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** తమ కేసుల విషయంలో రాజీ కుదిరించేందుకు సెప్టెంబర్ 13న నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయ పోలీసు స్టేషన్ ల ఎస్ఐలు, కోర్టు పోలీసులు ఇరువర్గాలకు సమాచారం అందించి, లోక్ అదాలత్ లను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోనిమండల లీగల్ సర్వీసెస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 13 న రామన్నపేట మండల లీగల్ సర్వీసెస్కమిటీ ఆధ్వర్యంలో కేసుల పరిష్కారానికి ఏర్పాటుచేసిన లోక్ అదాలత్ లో ఇరువర్గాలు రాజీ కుదుర్చుకోవచ్చని చెప్పారు. రాజి మార్గం ద్వారా ఇరువర్గాలు తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవచ్చు అని చెప్పారు. రాజీమార్గమే రాజా మార్గం అనే విషయాన్ని ఇరు వర్గాలు గుర్తించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మోత్కూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట ఎస్సై నాగరాజు, వలిగొండ ఎస్సై ఉగేందర్, అడ్డగూడూర్ ఎస్సై వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రతి ఒక్కరు ప్రజలు ఇంట్లోనే ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని బిజెపి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నియోజకవర్గం ప్రజలకు సోమవారం విజ్ఞప్తి చేశారు. వాగులు, వంకలు పొంగి పొరలే అవకాశం ఉందని, చెట్ల కింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలు, మోటార్ స్టార్టర్స్ కు తాకవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయక సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సూచించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ అంకాపూర్ లోనే

-త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన..

-నమూనా చిత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని అంకాపూర్ గ్రామంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారి పక్కన పచ్చని కొండల మధ్య, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సులువైన, సౌకర్యవంతమైన రవాణాకు అనుకూలంగా ప్రకృతి ఒడిలో రూపుదిద్దుకుంటుందని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేరే చోట ఏర్పాటు చేసే ప్రసక్తే లేదన్నారు. భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తామన్నారు.

## ఆభరణాల కోసం వృద్ధురాలు హత్య చేసిన జీవిత ఖైదీ

కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఆభరణాల కోసం ఒక వృద్ధురాలిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష తో పాటు నాలుగు వేల రూపాయల జరిమానా విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మంగళవారం తెలిపారు. 29. 9. 2024 నాడు బీచ్కుంద లో బాలయ్య, అతని భార్య రోజువారి పనులకు వెళ్లగా తల్లి అయిన గోనె కాశవ్వ (58) ఒంటరిగా ఉన్న సమయంలో అదే ఊరుకు చెందిన గుడ్ లింగం పందరి రోకలితో బాది బంగారు ఆభరణాలు దొంగిలించారు అని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా కాలనీవాసులను, సాక్షదారాలు పరిశీలించి విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అడిషనల్ డిస్టిక్ స్టేషన్స్ (ఎస్సీ, ఎస్టీ కోర్టు నిజామాబాద్) న్యాయమూర్తి శ్రీనివాస్ నిందితునికి జీవిత ఖైదీ తో పాటు నాలుగు వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. పోలీసుల తరపున వాదనలు వినిపించి కోర్టుకు సమర్పించి నట్లు తెలిపారు. పోలీస్ అధికారులను అభినందించారు.

## బైకు దొంగతనం చేసిన ఇద్దరు నిందితులకు 9 నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా...

కామారెడ్డి జిల్లా  ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** బైక్ దొంగతనం చేసిన ఇద్దరి నిందితులకు 9 నెలల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, మంగళవారం తెలిపారు. ఈనెల 11న మత్తుల హరికృష్ణ దేశవరం పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్కు చెందిన ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్ట నిర్మాణం కోసం మేస్త్రిగా పనిచేస్తూ సమయంలో నిందితులు ఇద్దరు సిబి యూనికాన్ మోటర్ సైకిల్ ఏపీ 28 బిపి 5472 బైకును దొంగిలించినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించగా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగా వచ్చిన ఆధారాల ద్వారా మరియు పాత నేరస్తుల కదలికల ద్వారా ఎర్ర అశోక్, దొడ్ల గోపాల్, పోచయ్య, అనే వ్యక్తులు  నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. నేరస్తులను కోర్టులో హాజరపరచగా కేసులో సాక్షులను విచారించి సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో ఎల్లారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. సుష్మ నిందితులకు 9 నెలల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించారు.నిందితులను గుర్తించినందుకు పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రతి ఒక్కరు ప్రజలు ఇంట్లోనే ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని బిజెపి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నియోజకవర్గం ప్రజలకు సోమవారం విజ్ఞప్తి చేశారు. వాగులు, వంకలు పొంగి పొరలే అవకాశం ఉందని, చెట్ల కింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలు, మోటార్ స్టార్టర్స్ కు తాకవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహాయక సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి విజ్ఞప్తి సూచించారు.

## విద్యుత్ షాక్ కు గురి అయిన కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు..



**వెల్దుర్తి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వార్డ్ నందు నిన్నటి దినం ఏకధాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా పాడైపోయిన కరెంటు స్తంభం వలన ఒక మహిళకు కరెంట్ షాక్ తగలడంతో, వారి కుటుంబాన్ని పరామర్శించి సదరు కరెంటు ఏఈ తో చరవాణిలో మాట్లాడి అక్కడున్న పాత కరెంటు స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అలాగే ఆరో వార్డు నందు ఏడవ వార్డు నందు డ్రైనేజీ, అపరిశుభ్రంపై సంబంధిత గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పలువురు కాలనీవాసులు సిసి రోడ్ల నిర్మాణము మరియు కాలువలు ఏర్పాటు చేయాలనికోరారు. పంచాయతీ తీర్మానాలు అయిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణాలు, కాలువలు చేపడతామని కాలనీ సులకు తెలిపారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం..




**రంగారెడ్డి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** అల్విన్ క్రాస్ రోడ్స్ అతిధి బ్యాంకెట్  హాల్ లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం  ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నెల 24 ఆదివారం రోజున గౌరవ కేటీఆర్అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరగబోయే సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం. సూచనలు. సలహాలు తెలుసుకోవడం  జరిగింది. నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ పార్టీ అభివృద్ధికి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్ ,వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు,రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్, శామ్లెట్. శ్రీనివాస్ శేరిలింగంపల్లి అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):**

1.తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.

2.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు.

3.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.

4.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.

5.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు.

6.బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.

7.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.

8.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.

లి9.ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు.

10.గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.

11.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను.

12.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు "డిష్ " కనెక్షన్ తీసివేయవలెను.

13.వర్షం పడుచున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్  అయ్యే అవకాశం ఉంటుంది.

14.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.

15.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెల్లాలి. ప్రతి కరెంటు వస్తువు కు "ఎర్త్ " తప్పనిసరిగా గా ఉండాలి.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు రాయపురం నరసింహులు, జిల్లా కోశాధికారితునికి దశరథల నేతృత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వల్ల అనేక విషయాలు భవిష్యత్తు తరాలకు అందుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోలా నరేష్ కుమార్, కోశాధికారి సీసా రాజేష్, జిల్లా సలహాదారులు ఇప్పకాయల ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు వట్టిపల్లి శివకుమార్, సహాయ కార్యదర్శి కళ్లెం తిరుమలేష్, నాయకులు రాయపురం శేఖర్, గంజి వెంకటేష్, జల్లే రవి, బిట్టుకూరి వినయ్, మాణిక్యాల ఈశ్వర్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు కోల లింగం, రాయపురం భాస్కర్, వెంగల్దాస్ శ్రీకాంత్, చింతల ఉదయ్, అశోక్, ఉదయ్, భరత్, తదితరులు పాల్గొన్నారు....

## గంధమల్ల చెరువుకు పూజలు చేసిన ప్రభుత్వ విప్





**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్ల చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు నిండిఅలుగు పోస్తున్న సందర్భంగా మంగళవారం నాడు ఆయన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దుకుతున్నాయని అన్నారు. ఆలేరు నియోజకవర్గానికి గుండెకాయగా నిలిచే తుర్కపల్లి మండలంలోని అతి పెద్ద చెరువు గంధమల్ల  అలుగు పోయడం వల్ల ఆలేరు నియోజకవర్గానికి భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన గంగమ్మకు, చీర, పసుపు, కుంకుమలు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. వర్షం లేని సమయంలో నగముల చెరువును నింపడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం వరణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## హామీ ఇచ్చిన మరుసటి నుండే పనుల ప్రారంభం



**ఆలేరు ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు ఉదయం కాలినడక ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామంలోని ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని జారీ చేయడంతో స్పందించిన అధికారులు గ్రామంలోని ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం సంజీవరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్ లు మాట్లాడుతూ ఇనుప విద్యుత్తు స్తంభాల వలన వర్షాకాలంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రహించిన ఎమ్మెల్యే ముందస్తు చర్యలు చేపట్టడం హర్షనీయమని అన్నారు. కొలనుపాక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

## చేపల వేటకు వెళ్లి ఇద్దరూ మృతి



**భువనగిరి ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో చేపల వేటకు వెళ్లి, ఇద్దరు మరణించిన సంఘటన పలువురిని కంటతడి పెట్టింది. మృతులలో ఒకరు ఎస్కే జహంగీర్ 52, ఆటో డ్రైవర్ గా గుర్తించారు, మరొకరు భువనగిరి పట్టణానికి చెందిన వెంకటేష్ 53గా తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389,  9490315559

# రిలయన్స్ ఎయిర్‌టెల్ దన్నుతో లాభాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం పాజిటివ్ నోట్‌తో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 703.38 పాయింట్లు లాభంతో 79,747.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,923.90 పాయింట్ల నుంచి 79,026.18 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 216.95 పాయింట్లు పుంజుకుని 24,131.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ-50లో 43 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, సిప్లా, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జ్యూమర్ స్టాక్స్ 4.40 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరాం ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెచ్డీఎఫ్సీ లైఫ్, నెస్లే ఇండియా 1.35 శాతం వరకూ నష్టపోయాయి. ఇదిలా ఉంటే రిలయన్స్ షేర్ 1.63 శాతం లాభంతో ముగిసింది.నిఫ్టీ మిడ్ క్యాప్ 0.16 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.75 శాతం వృద్ధి చెందాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ మినహా అన్ని ఇండెక్సులు లాభ పడ్డాయి. నిఫ్టీ ఫార్మా 2.35 శాతం, నిఫ్టీ హెల్త్ కేర్ 2.04శాతం లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రా టెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ లాభ పడితే, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్ నష్టాలతో స్థిర పడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర 72.67 డాలర్లు, ఔన్స్ బంగారం 2662 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**ఒక్కరోజే 1190 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్**

**24 వేల కిందకు నిఫ్టీ**



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా నష్టపోయాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురికావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలే ప్రధాన కారణం. అక్టోబర్ నెలకుగాను అమెరికాలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.3 శాతానికి పెరగడం.. రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాలకు గండికొట్టింది. ఇక భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఈ క్రమంలోనే మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేశారు. పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. ఫలితంగా ఐటీ, వాహన, కన్జ్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు పతనమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,300 పాయింట్లకుపైగా దిగజారి 79 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,190.34 పాయింట్లు లేదా 1.48 శాతం నష్టపోయి 79,043.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 360.75 పాయింట్లు లేదా 1.49 శాతం క్షీణించి 23,914.15 వద్ద స్థిరపడింది.

### లక్షన్నర కోట్ల సంపద ఆవిరి

గత రెండు రోజులుగా భారీ లాభాలతో కళకళలాడిన మదుపరులకు గట్టి షాక్‌తగిలింది. గురువారం ఒకేరోజు మదుపరులు రూ.1.50 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోవడంతో బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటల్ విలువ రూ.1,50,265.63 కోట్లు కరిగిపోయి రూ.4,42,98,083.42 కోట్లు(5.24 ట్రిలియన్ డాలర్లు)కి జారుకున్నది. అమెరికా మార్కెట్లలో భారీగా అమ్మకాలు జరగడంతో ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు లేకపోవడం, అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటం మదుపరుల్లో ఆందోళన పెంచిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఐటీ రంగ సూచీ అత్యధికంగా 2.35 శాతం నష్టపోయింది.

# కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత....



**ఆత్మకూర్ యం ఆగస్టు 19 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కట్టెకోల ప్రభాకర్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కూల సత్తయ్య గౌడ్ ద్వారా ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి గౌడ్, మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎలిమినేటి గోపాల్, సీనియర్ నాయకులు జోగు స్వామి, కుమ్మరికుంట్ల యాదయ్య, కోల నరేష్, బొంత విగ్నేష్, ప్రభాకర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## మేజర్ గ్రామపంచాయతీ

# నిధులు స్వాహా చేసిన సర్పంచ్



**వెల్దుర్తి ఆగస్టు 19 (అఖండ భూమి)** : మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శైలజ దేవరాజ్ మేజర్ గ్రామపంచాయతీ నిధులను స్వాహా చేయడమే కాకుండా మరదలకు కూడా ఎటువంటి పనులు చేయకుండా ఫోర్జరీ సంతకాలు చేసి స్వాహా చేసినట్లు ఆధారాలు ఉన్నాయని మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శ్వేత మీడియాకు తెలిపారు. మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... లక్షల్లో నిధులు దుర్వినియోగం అయ్యాయని దానికి సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయని తెలిపారు. ప్రజల సొమ్ము అక్రమంగా బిల్లులు పెట్టిన అధికారులకు కళ్ళు కనిపియ్యలేదా అని ప్రశ్నించారు. అధికారుల తగు విచారణ జరిపి మేజర్ గ్రామపంచాయతీ నిధులను సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ము గ్రామపంచాయతీకి ఉపయోగకరంగా ఉండాలే తప్ప దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కె ఈ శ్యాంబాబు అనుమతితో 15 మంది గ్రామపంచాయతీ వర్కర్లుగా పనిచేస్తున్నారు. వీరికి వీరితోపాటు మరి కొంతమందికి ఐదు నుండి ఆరు నెలల వరకు జీతభత్యాలు ఇవ్వకుండా పంచాయతీ సిబ్బందికి ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. అధికారులు నిమ్మకు నీరు ఎక్కినట్లుగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు.

# ఎల్ఐసీ చేతికి మణిపాల్‌సిగ్నా!




దేశీయ అతిపెద్ద బీమా సంస్థ, ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించే అంశంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతందాకా వాటాను కొనేందుకు గట్టిగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారంలోకి వెళ్దామని ఎల్ఐసీ ఎప్పట్నుంచో యోచిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా ఓ సంస్థను పెట్టి దానిద్వారా ఈ సెగ్మెంట్‌లో ముందుకెళ్లడం కంటే ఇప్పటికే ఉన్న సంస్థలో వాటాను సొంతం చేసుకొని వెళ్లడమే లాభదాయకం అని ఎల్ఐసీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. దేశీయ అతిపెద్ద బీమా సంస్థ, ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించే అంశంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతందాకా వాటాను కొనేందుకు గట్టిగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారంలోకి వెళ్దామని ఎల్ఐసీ ఎప్పట్నుంచో యోచిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా ఓ సంస్థను పెట్టి దానిద్వారా ఈ సెగ్మెంట్‌లో ముందుకెళ్లడం కంటే ఇప్పటికే ఉన్న సంస్థలో వాటాను సొంతం చేసుకొని వెళ్లడమే లాభదాయకం అని ఎల్ఐసీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే మణిపాల్‌సిగ్నాలో వాటాల కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నట్టు చెప్తున్నారు. ఈ నెల 8న ఎల్ఐసీ త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రకటన సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతీ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చి ఆఖర్లోగా ఇప్పటికే ఆరోగ్య బీమా సేవల్ని అందిస్తున్న కంపెనీలో వాటాను కొంటామని, తద్వారా ఈ విభాగంలోకి వస్తామని ఆయన చెప్పారు. అయితే ఏ సంస్థలో వాటాను కొంటామన్న వివరాల్ని మాత్రం తెలియపర్చలేదు.

### ఇండో-అమెరికన్ జాయింట్ వెంచర్

మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ అనేది ఓ ఇండో-అమెరికన్ జాయింట్ వెంచర్. బెంగళూరు ఆధారిత మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్ కలిసి ఏర్పాటు చేశాయి. ఇందులో మణిపాల్ గ్రూప్‌నకు 51 శాతం వాటా ఉన్నది. మిగతా 49 శాతం వాటా సిగ్నాది. అయితే ఈ డీల్ కుదిరితే ఎల్ఐసీకి దామాషా ప్రకారం అటు మణిపాల్ గ్రూప్, ఇటు సిగ్నా రెండూ కలిసి తమ వాటాల నుంచి 50 శాతం వాటాను అమ్మవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. మణిపాల్‌సిగ్నా స్టాక్ మార్కెట్లలో నమోదు కాలేదు. ఇది కూడా ఇందులోనే ఎల్ఐసీ వాటా కొనేందుకు దోహదం చేస్తున్నది. స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్‌లు స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయి. దీంతో వాటి మార్కెట్ విలువ వరుసగా రూ.13,740 కోట్లు, రూ.26,843 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోల్చితే మణిపాల్‌సిగ్నానే ఎల్ఐసీకి చౌకగా లభిస్తున్నది.

### డీల్ విలువ రూ.2వేల కోట్లు?

మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఎల్ఐసీ చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్టు ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ వార్తల్నిబట్టి తెలుస్తున్నది. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) మణిపాల్‌సిగ్నా ప్రీమియం వసూళ్లు స్థూలంగా రూ.1,691 కోట్లుగా ఉన్నాయి. అలాగే కంపెనీ విలువను రూ.3,500-4,000 కోట్లుగా అంచనా వేస్తున్నారు. దీంతో డీల్ కుదిరితే 50 శాతం వాటాకు ఎల్ఐసీ రూ.1,750-2,000 కోట్లు చెల్లించాల్సి రావచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్‌కు నానాటికీ పెరుగుతున్న ఆదరణ దృష్ట్యానే ఎల్ఐసీ ఈ వ్యాపారంలోకి రావాలని నిర్ణయించుకున్నది. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్ల జనరల్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 37 శాతం వాటా హెల్త్ ఇన్సూరెన్స్‌దే.

### బ్యాంక్ అస్యూరెన్స్‌కు లిమిట్

బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ.. బ్యాంక్ అస్యూరెన్స్ బిజినెస్‌కు పరిమితుల్ని పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా సంస్థకు, బ్యాంకుకు మధ్య కుదిరే భాగస్వామ్య ఒప్పందాన్నే బ్యాంక్‌అస్యూరెన్స్ అంటారు. ఇందులో బ్యాంక్ కస్టమర్లకు ఇన్సూరెన్స్ కంపెనీలు తమ పాలసీలను బ్యాంకుల ద్వారానే అమ్ముతూంటాయి. అయితే పాలసీలను అమ్మే విషయంలో బ్యాంకులపై బీమా సంస్థలు అధికంగా ఆధారపడటం మంచిది కాదని, దీనివల్ల సదరు బ్యాంకులు ఆర్థిక ఇబ్బందుల్లో పడితే పాలసీదారులూ నష్టపోతారని ఐఆర్డీఏఐ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సైతం రిస్క్‌తో కూడిన విధానాల ద్వారా బీమా పాలసీలను అమ్మడం ఆపాల్సిన అవసరం ఉందని ఇటీవల అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఐఆర్డీఏఐ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నది. ఇన్సూరెన్స్ కంపెనీలు తమ మొత్తం వ్యాపారంలో బ్యాంకుల ద్వారా జరుగుతున్న వ్యాపారాన్ని 50 శాతానికి తగ్గించుకోవాలని ఐఆర్డీఏఐ కోరినట్టు ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ నివేదిక చెప్తున్నది. వచ్చే కొద్దినెలల్లో ఈ వ్యవహారంపై ఐఆర్డీఏఐ ఓ తుది నిర్ణయం తీసుకోవచ్చని కూడా అంటున్నారు. ప్రస్తుతం ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 90 శాతం వ్యాపారం ఎస్బీఐ ద్వారానే జరుగుతున్నది. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌లో 85 శాతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారానే వస్తున్నది. మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మొత్తం వ్యాపారంలో యాక్సిస్ బ్యాంక్‌తో అందుకుంటున్నదే 90 శాతం. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఐసీఐసీఐ బ్యాంక్ వాటా దాదాపు 50 శాతంగా ఉన్నది. మరోవైపు ఐఆర్డీఏఐ ఆలోచనతో గురువారం స్టాక్ మార్కెట్లలో ఆయా ఇన్సూరెన్స్ సంస్థల షేర్లు పడిపోయాయి. మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్బీఐ లైఫ్ షేర్ల విలువ 3.29-5.41 శాతం మేర నష్టపోయాయి.

# భారీగా పెరుగనున్న పసిడి, చమురు ధరలు గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా

**వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఔన్స్ బంగారం 3,150 డాలర్లకు**

**బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు**

**ఎగదోయనున్న ఆందోళనకర పరిస్థితులు**




అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, ముడి చమురు ధరలు వచ్చే ఏడాది ఆఖరుకల్లా భారీగా పెరుగవచ్చని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ క్రమంలోనే ఔన్స్ పసిడి విలువ 2025 డిసెంబర్ నాటికి ఏకంగా 3,150 డాలర్లను తాకవచ్చని చెప్తున్నది. ఇది ప్రస్తుతంతో పోల్చితే 19 శాతం ఎక్కువ కావడం గమనార్హం. గ్లోబల్ మార్కెట్‌లో ఇప్పుడు ఔన్స్ 2,550 డాలర్ల వద్ద ఉన్నది. కాగా, అంచనా నిజమైతే భారతీయ మార్కెట్లో తులం బంగారం లక్ష దాటేయడం ఖాయం. ఇక బ్యారెల్ క్రూడాయిల్ రేటు 100 డాలర్లకు చేరవచ్చని అంటున్నది. ఇప్పుడిది 70 డాలర్లలో ఉన్నది.

### ఇదీ సంగతి..

ప్రపంచవ్యాప్తంగా నెలకొనే ప్రతికూల పరిస్థితులు.. ఓవైపు మదుపరులను, మరోవైపు డిమాండ్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సురక్షిత మదుపు సాధనమైన బంగారంతోనే తమ పెట్టుబడులకు రక్షణ అని మెజారిటీ ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అందుకే ద్రవ్యోల్బణం పెరుగుతున్నా, స్టాక్ మార్కెట్లు పతనమవుతున్నా, యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నా, అధికారాలు మారి వ్యాపార-వాణిజ్య పరిస్థితులు దిగజారినా.. వెంటనే పెట్టుబడులను గోల్డ్ వైపునకు మళ్లిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఇలాంటి ఘటనలకు ఎక్కువగానే ఆస్కారముందని, పుత్తడి ధరలు ఆల్‌టైమ్ హైల్లోకి చేరడం ఖాయమన్న అభిప్రాయాలు గట్టిగా వ్యక్తమవుతున్నాయిప్పుడు. ఇక పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు క్రూడాయిల్ ధరల్ని సహజంగానే ఎగదోస్తాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఇబ్బందికర వాతావరణం తప్పక ముడి చమురును ఖరీదెక్కిస్తుందని అంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దీనిపై ఐరోపా దేశాల వైఖరి, డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా తీసుకునే నిర్ణయాలు, చైనాతో సుంకాల పోరు ఇలా అనేకాంశాలతో క్రూడ్ సెంచరీ కొడుతుందన్న అంచనాలు పుష్కలంగా వస్తున్నాయి.

### అమెరికానే..

అటు బంగారం కావచ్చు, ఇటు ముడి చమురు కావచ్చు.. ఈ రెండు కమొడిటీ మార్కెట్లను అమితంగా ప్రభావితం చేస్తున్నది అమెరికా ప్రభుత్వ నిర్ణయాలు, ఆ దేశ ఆర్థిక పరిస్థితులే. వచ్చే ఏడాది జనవరిలో అగ్రరాజ్యంలో అధికార మార్పిడి జరుగనున్నది. ట్రంప్ అధ్యక్షుడు కానున్నారు. దీంతో ట్రంప్ దుందుడుకు వైఖరి, ఇప్పటికే బలహీనంగా ఉన్న అమెరికా ఆర్థిక వ్యవస్థ.. గోల్డ్, క్రూడ్ రేట్లను అమాంతం పెంచేస్తాయన్న అంచనాల్ని గోల్డ్‌మన్ సాచ్స్ వేస్తున్నది. ద్రవ్యోల్బణం భయాలు, ఆర్థిక ఇబ్బందులు గోల్డ్ ఈటీఎఫ్‌లకు డిమాండ్‌ను పెంచుతాయని, ముఖ్యంగా అమెరికా రుణ భారం.. అమెరికాసహా అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులను బంగారం కొనుగోళ్లకు ఉసిగొల్పవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఇక ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు.. బాండ్, స్టాక్ మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేస్తాయన్నది తెలిసిందే. దీంతో విదేశీ మదుపరుల పెట్టుబడుల తీరు కూడా ప్రధానం కానున్నది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ విలువ కదలికల్నీ తక్కువగా చూడలేం. కాగా, ఇరాన్‌కు చమురు సరఫరాపై ట్రంప్ సర్కారు వ్యవహార శైలి, హార్మూజ్ జలసంధి మూసివేత తదితర అంశాలు ముడి చమురు ధరలకు రెక్కల్ని తొడుగుతాయని సాచ్స్ చెప్తున్నది.

### పెరిగిన బంగారం ధర

వరుసగా రెండు రోజులు భారీగా పతనమైన బంగారం ధరలు బుధవారం కోలుకున్నాయి. హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ రేటు రూ.270 పెరిగి రూ.77,510గా ఉన్నది. సోమ, మంగళవారాల్లో రూ.24,00 పడిపోయిన విషయం తెలిసిందే. 22 క్యారెట్ రూ.250 అందుకుని రూ.71,050 వద్ద నిలిచింది. ఇక ఢిల్లీలో 10 గ్రాములు 24 క్యారెట్ పుత్తడి విలువ రూ.650 పుంజుకొని రూ.78,800 పలికింది. కాగా, వెండి ధరల విషయానికొస్తే.. ఈ ఒక్కరోజే కిలో రూ.5,200 ఎగబాకి రూ.95,800లకు చేరింది. అంతర్జాతీయంగా అనుకూల పరిస్థితులు, స్థానిక జ్యుయెల్లర్స్ నుంచి పెరిగిన డిమాండే కారణమని అంటున్నారు.

# ఈవీ ప్రియులకు గుడ్‌న్యూస్.. రెండు ఈవీ స్కూటర్లను లాంచ్ చేసిన హెూండా



భారతదేశంలో ఈవీ వాహనాలకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో టాప్ కంపెనీల నుంచి స్టార్టప్‌ల వరకు నయా ఈవీలను మార్కెట్‌లో లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ హెూండా ఇండియా తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌లను భారతీయ మార్కెట్లో ప్రవేశపెట్టింది. యాక్టివాఈ, క్యూసీ1 పేరుతో లాంచ్ చేసి ఈ స్కూటర్లు రిమూవబుల్ బ్యాటరీ సెటప్‌తో వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు స్కూటర్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హెూండా యాక్టివా అంటే మధ్య తరగతి ప్రజలు అధికంగా ఇష్టపడే స్కూటర్ ఇప్పుడు యాక్టివా ఈ పేరుతో యాక్టివా ఈవీ వెర్షన్‌ను హెూండా లాంచ్ చేసింది. చూడడానికి అచ్చం యాక్టివా ఐసీఈ స్కూటర్ మాదిరిగా ఉన్నా స్టైలింగ్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ స్కూటర్ మినిమలిస్టిక్ విధానంలో ఉంటుంది. ఈ స్కూటర్‌లో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్ ఇరువైపులా టర్న్ ఇండికేటర్‌లతో ఉంటుంది. హెూండా యాక్టివా పొడవాటి సీటుతో చిన్న ఫ్లోర్‌బోర్డ్‌ను కలిగి ఉన్నట్లు అనిపిస్తుంది. ముఖ్యంగా యాక్టివా ఈ రిమూవబుల్ బ్యాటరీ సెటప్‌తో రెండు 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీలతో వస్తుంది. అందువల్ల చార్జింగ్ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఈ యూనిట్ల ద్వారా శక్తి వీల్-సైడ్ ఎలక్ట్రిక్ మోటారుకు బదిలీ అవుతుంది. ఇది 4.2 కేడబ్ల్యూ పవర్ అవుట్‌పుట్‌ని కలిగి ఉంటుంది. ఈ అవుట్‌పుట్ గరిష్టంగా 6.0 కేడబ్ల్యూ వరకు పెంచుకోవచు. హెూండా యాక్టివా-ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 102 కిమీల మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ స్కూటర్‌లో స్టాండర్డ్, స్పోర్ట్, ఎకాన్ వంటి రైడింగ్ మోడ్‌లు ఉంటాయి.

### హెూండా క్యూసీ-1

హెూండా క్యూసీ-1 భారతదేశంలో 2025 మధ్యలో నుంచి ప్రత్యేకంగా విడుదల చేయనున్నారు. ముఖ్యంగా తక్కువ దూరం ప్రయాణించే ప్రయాణికుల ఈ స్కూటర్ రూపొందించారు. ఈ స్కూటర్ కూడా యాక్టివా-ఈ డిజైన్ మాదిరిగా ఉన్నాయి. ఈ స్కూటర్ ఆప్రాన్, వాహనానికి సంబంధించిన సైడ్ ప్యానెల్‌లు ఆకట్టుకుంటాయి.అయితే యాక్టివా-ఈ మాదిరి డీఆర్ఎల్‌లు లేకపోవడంతో స్కూటర్ కొంచెం భిన్నంగా కనిపిస్తుంది. క్యూసీ %-% 1 స్థిరమైన 1.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఇది ఫ్లోర్‌బోర్డ్‌పై ఉంచిన సాకెట్ ద్వారా స్కూటర్‌కు కనెక్ట్ చేసేలా ప్రత్యేక ఛార్జర్‌తో వస్తుంది. క్యూసీ-1 స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 80 కిలో మీటర్ల పరిధిని అందిస్తుంది. క్యూసీ-1 ఐదు అంగుళాల ఎల్‌సీడీ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్‌తో వస్తుంది. ఈ ఈవీ స్కూటర్‌లో అండర్-సీట్ స్టోరేజ్, యూఎస్‌బీ టైప్-సీ సాకెట్ వంటి అధునాతన ఫీచర్లు ఆకట్టుకుంటాయి.